30. 3. 2026

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

సోమవారం | రంగారెడ్డి, నల్లగొండ

సంపుటి :07 సంచిక : 294 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



సినీ నిర్మాత అల్లు అరవింద్ నివాసానికి వెళ్లి నూతన దంపతులు అల్లు శిరీష్-నయనిక రెడ్డి ను ఆశీర్వదించిన కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

హైదరాబాద్ వెలుతురు మార్చి 29:

## గల్ఫ్ దేశాలకు ప్రధాని మోదీ కృతజ్ఞతలు..
## కష్టకాలంలో అండగా నిలిచాయని ప్రశంస



**ఢిల్లీ, మార్చి 29 (వెలుతురు)**

పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణంలో చిక్కుకుపోయిన భారతీయ పౌరులను సురక్షితంగా స్వదేశానికి తరలించడంలో సహాయం అందించిన గల్ఫ్ దేశాలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధన్యవాదాలు తెలిపారు. కష్టకాలంలో భారతీయులకు అండగా నిలిచిన యూఏఈ, సౌదీ అరేబియా, ఖతార్, ఒమన్ దేశాల నాయకత్వానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇరాన్-అమెరికా మధ్య ఉద్రిక్తతల కారణంగా విమాన సర్వీసులు నిలిచిపోయినప్పుడు, వేలాది మంది 2లో..

## తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే
# జీతంలో 15 శాతం కట్...

- తెలంగాణ అసెంబ్లీలో చారిత్రాత్మక బిల్లుకు ఆమోదం
- కేసీఆర్, హరీశ్ లను సీబీఐ ఇంకా ఎందుకు అరెస్ట్ చేయలేదు?
- కేంద్రాన్ని నిలదీసిన రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ వెలుతురు మార్చి 29:**

వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ఉద్యోగుల పట్ల తెలంగాణ ప్రభుత్వం కఠినంగా 2లో..

## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మేనకా గాంధీ



**హైదరాబాద్ వెలుతురు మార్చి 29:**

కేంద్ర మాజీ మంత్రి, బీజేపీ నేత, జంతు హక్కుల కార్యకర్త మేనకా గాంధీ ఆదివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రంలో వీధికుక్కల సంరక్షణ, గోవుల సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలపై ప్రధానంగా చర్చించారు. రాష్ట్రంలోని మున్సిపాలిటీల పరిధిలో వీధికుక్కల నియంత్రణ, గోశాలల నిర్వహణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను 2లో..

## భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా గోదావరి పుష్కరాలు

### 2027 జూన్‌లో జరగబోయే గోదావరి పుష్కరాల నిర్వహణపై ముఖ్యమంత్రి రేవంత్ సమీక్షా సమావేశం

**హైదరాబాద్ వెలుతురు మార్చి 29:**



2027 జూన్‌లో జరగబోయే గోదావరి పుష్కరాల నిర్వహణకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికలపై ముఖ్యమంత్రి రేవంత్ అనుముల ఉన్నత స్థాయి సమీక్షించారు. పుష్కరాల కోసం బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి 2లో..

## కేటీఆర్ తో
## రేవంత్ రెడ్డి
# కుమ్మక్కు



## ఇద్దరి మధ్య డీల్ కుదిరింది

- అందుకే కేటీఆర్ అవినీతి కేసుల జోలికే పోవడం లేదు
- కవితతో కేటీఆర్ సంధికి ప్రయత్నిస్తున్నారు
- హరీష్ ను మాత్రమే టార్గెట్ చేస్తున్నారు
- ఇక కేటీఆర్, కేసీఆర్ అవినీతి కేసుల జోలికి వెళ్లే అవకాశమే లేదు
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన కామెంట్స్...

**హైదరాబాద్ వెలుతురు మార్చి 29:**

*బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో సీఎం రేవంత్ రెడ్డి కుమ్మక్కు అయ్యారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన ఆరోపణలు చేశారు. అందుకే కేటీఆర్ పైనున్న అవినీతి కేసుల జోలికి పోవడం లేదని చెప్పారు. కల్వకుంట్ల కవిత, కేటీఆర్ సయోధ్య కుదుర్చేందుకు రేవంత్ రెడ్డి మధ్యవర్తి పాత్ర పోషిస్తున్నరని తెలిపారు. కేవలం హరీష్ రావును మాత్రమే టార్గెట్ చేస్తూ కాళేశ్వరంలోని కొంత భాగం అవినీతిపై మాత్రమే మాట్లాడుతున్నారని చెప్పారు. కాళేశ్వరంలో జరిగిన రూ.లక్ష కోట్ల అవినీతిపై విచారణ జరిపితే మొత్తం బండారం బయటపడుతుందనే భయంతోనే అన్నారం, సుందిళ్ల, మేడిగడ్డ అవినీతిపైనే విచారణకు పరిమితం అయ్యారని చెప్పారు.*

ఆదివారం రోజున బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి విచ్చసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మీడియా ప్రతినిధులతో కొద్దిసేపు చిట్ చాట్ చేశారు. ఈ సందర్భంగా అసెంబ్లీలో కాళేశ్వరం అంశంపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించగా పై విధంగా స్పందించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ ఏమన్నారంటే....

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కు రాజకీయాలు నడిపిస్తున్నాయి. రేవంత్ రెడ్డి, కేటీఆర్ ఇద్దరూ ఒక్కటే. హరీష్ రావుతో జాగ్రత్తగా ఉండాలని కేటీఆర్ కు సీఎం సలహా ఇస్తున్నారు. కాళేశ్వరంపై హరీష్ పై ఉన్నంత పగ కేటీఆర్ పై రేవంత్ కు లేదు. ఎందుకంటే ఈ ఫార్ములా కేసు, డ్రగ్స్, ఫాంహౌజ్ కేసులపై మాట్లాడటం లేదు. కేటీఆర్ పై రేవంత్ కు చాలా ప్రేమ ఒలకపోస్తున్నాడు. కేటీఆర్, కవిత మధ్య సంధి కుదర్చేందుకు యత్నిస్తున్నారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ తో కలిసి పోటీ చేయాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నాడు. 100 శాతం కేటీఆర్, రేవంత్ రెడ్డి ఒక్కటే.

కేసీఆర్ పై ఉన్న కోపం కూడా రేవంత్ కు పోయింది. ఇద్దరి మధ్య డీల్ కుదిరింది. అందుకే హరీష్ ను మాత్రమే టార్గెట్ చేస్తున్నారే తప్ప కేటీఆర్ గురించి మాట్లాడటం లేదు. అందుకే హరీష్ రావు ఆలోచించుకోవాలి. కేటీఆర్, రేవంత్ రెడ్డి 2లో..

## రాష్ట్రాలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక సూచన



**హైదరాబాద్ వెలుతురు మార్చి 29:**

అంతర్జాతీయంగా ధరలు పెరుగుతున్నప్పటికీ, సామాన్యులపై భారం మోపవద్దనే ఉద్దేశంతో కేంద్రం ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించిందని, రాష్ట్రాలు కూడా తమ పరిధిలోని వ్యాట్‌ను తగ్గించి ప్రజలకు ఉపశమనం కలిగించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక సూచన చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ విదేశాల నుంచి ఇంధన సరఫరా సకాలంలో జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దేశంలో ఇంధన నిల్వలపై వస్తున్న వదంతులను ఆయన ఖండించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్‌కు ఎలాంటి కొరత లేదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. దేశంలో మళ్లీ లాక్‌డౌన్ విధిస్తారంటూ సాగుతున్న ప్రచారాన్ని కూడా 2లో..

## కేరళలో కాంగ్రెస్ కూటమి (UDF)
# విజయం ఖాయం

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్ వెలుతురు మార్చి 29:**



కేరళ రాష్ట్రంలో వచ్చే నెల 9వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఖణఫ్) స్పష్టమైన మెజార్టీతో అధికారంలోకి రానుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార & పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కేరళలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం నాడు పతనంతిట్ట జిల్లా లోని అడూర్ అసెంబ్లీ నియోజకవర్గం యూడీఎఫ్ ఎమ్మెల్యే అభ్యర్థి శాంతకుమార్ (కాంగ్రెస్ పార్టీ) మద్దతుగా వివిధ ప్రాంతాలలో ప్రచారం నిర్వహించారు . ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ గత పదేళ్లుగా ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ కూటమి పట్ల ప్రజల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తున్నదన్నారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమి సాధించిన విజయాలు దీనికి నిదర్శనమని చెప్పారు. గత దశాబ్దంగా అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని మంత్రి ఆరోపించారు. 2లో..

## మంత్రి పొంగులేటిని
# బర్తరఫ్ చేయాలి...

- గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ నిరసన



**హైదరాబాద్ వెలుతురు మార్చి 29:**

తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై వచ్చిన అవినీతి, అక్రమ మైనింగ్ ఆరోపణల నేపథ్యంలో, ఆయనను వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆదివారం నాడు అసెంబ్లీ సమీపంలోని గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన చేపట్టారు. అనంతరం ఈ అంశాన్ని శాసనసభలో కూడా ప్రస్తావించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, శాసనసభ ఉప నాయకుడు హరీశ్ రావు ఇతర ఎమ్మెల్యేలతో కలిసి ఈ నిరసనలో పాల్గొన్నారు. మంత్రి పొంగులేటి 2లో..

## ఖర్గ్ ద్వీపం అమెరికా వశం!..
# ఇరాన్‌కు భారీ షాక్



**వాషింగ్టన్ వెలుతురు మార్చి 29:**

పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు మరింత దట్టంగా కమ్ముకుంటున్నాయి. ఇరాన్ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసేలా అమెరికా సంచలన చర్యకు దిగింది. ప్రపంచ చమురు రవాణాలో కీలకమైన హర్మూజ్ జలసంధి సమీపంలోని ఇరాన్ 'ఖర్గ్ ఐలాండ్'ను అమెరికా దళాలు తమ ఆధీనంలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇరాన్ ముడి చమురు ఎగుమతుల్లో దాదాపు 90 శాతం ఈ దీవి నుంచే జరుగుతాయి. ఈ మెరుపుదాడితో ఇరాన్ ఆర్థిక మూలాలను అమెరికా గట్టిగా దెబ్బతీసినట్లయింది. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. అమెరికా వైమానిక, నౌకాదళాలు సంయుక్తంగా ఈ ఆపరేషన్‌ను పూర్తిచేసినట్లు సమాచారం. అంతేకాకుండా, త్వరలో ఇరాన్ భూభాగంలోకి సైన్యాన్ని పంపేందుకు (గ్రౌండ్ ఆపరేషన్స్) ట్రంప్ యంత్రాంగం సిద్ధమవుతోంది. ఇందుకోసం ఇప్పటికే పశ్చిమాసియాకు అదనపు బలగాలను తరలిస్తున్నట్లు నివేదికలు వస్తున్నాయి. అమెరికా నేరుగా ఇరాన్ గడ్డపైకి సైన్యాన్ని పంపాలని నిర్ణయించడం అంతర్జాతీయంగా కలకలం రేపుతోంది. గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలు, చమురు క్షేత్రాలపై ఇరాన్ అనుకూల వర్గాలు చేసిన దాడులకు ప్రతిగా అమెరికా ఈ కఠిన నిర్ణయం తీసుకుంది. మరోవైపు, హర్మూజ్ జలసంధిని మూసివేస్తామని ఇరాన్ హెచ్చరించడంతో, ఆ మార్గాన్ని తమ నియంత్రణలో ఉంచుకునేందుకు అమెరికా దళాలు భీకరంగా పోరాడుతున్నాయి. ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలు శాంతి చర్చల కోసం ప్రయత్నిస్తున్నప్పటికీ, పరిస్థితులు పూర్తిస్థాయి యుద్ధానికి దారితీసేలా కనిపిస్తున్నాయి. ఒకవేళ హర్మూజ్ జలసంధి ద్వారా చమురు సరఫరా నిలిచిపోతే, ప్రపంచవ్యాప్తంగా పెట్రోల్ ధరలు భారీగా పెరిగే ప్రమాదం ఉందని విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఆ బాధ్యతను
# లోకేశ్ కు అప్పగిస్తున్నా

- ఎవరు బాగా పనిచేస్తే వారే ప్రజాప్రతినిధులు అవుతారు
- చరిత్ర, వర్తమానం, భవిష్యత్ టీడీపీదే
- టీడీపీని ఫినిష్ చేస్తామన్నారు... వాళ్లే ఫినిష్ అయ్యారు
- 'సూపర్ సిక్స్'తో సంక్షేమ పాలన
- ఒకే రాజధాని.. అభివృద్ధి ప్రణాళిక
- వేదికపై కార్యకర్తలు.. సరికొత్త పంథా
- పార్టీ ఆవిర్భావ దినోత్సవం సభలో చంద్రబాబు



**అమరావతి వెలుతురు మార్చి 29:**

తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే పునాది అని, వారిని నిర్లక్ష్యం చేసే నాయకులను తాను ఉపేక్షించబోనని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. "కార్యకర్తలను దూరంగా ఉంచే నేతలను నేను దూరంగా ఉంచుతా. కార్యకర్తలను ఇబ్బంది పెట్టే నాయకులు మాకు అవసరం లేదు" అంటూ తీవ్ర స్వరంతో హెచ్చరికలు జారీ చేశారు. పార్టీ గుర్తుపై గెలిచి ఎమ్మెల్యేలు, మంత్రులు అయిన ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని ఆయన హితవు పలికారు. టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవం 2లో..

వెలుతురు

## కేరళలో కాంగ్రెస్ కూటమి (UDF) విజయం ఖాయం

అభివృద్ధి పేరుతో ప్రచారం మాత్రమే జరిగిందిగానీ, ప్రజలకు అందిన ఫలితాలు తక్కువగానే ఉన్నాయని విమర్శించారు. "పదేళ్ల పాలన తర్వాత కూడా నిరుద్యోగం పెరుగుతుంటే, ప్రజలపై ఆర్థిక భారాలు అధికమవుతుంటే అది ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం కాదా?" అని మంత్రి ప్రశ్నించారు. బీజేపీపై కూడా ఆయన తీవ్ర విమర్శలు చేశారు. దేశవ్యాప్తంగా మతపరమైన రాజకీయాలతో ప్రజలను విభజించే ప్రయత్నం జరుగుతోందని, కేరళలో ఆ పార్టీకి స్పష్టమైన అభివృద్ధి దిశ లేదని పేర్కొన్నారు. కేరళ ప్రజల సెక్యులర్ భావజాలాన్ని దెబ్బతీయాలనే ప్రయత్నాలను ప్రజలు తిరస్కరిస్తారని అన్నారు. సీపీఎం వైఫల్యాలు, బీజేపీ విభజన రాజకీయాల మధ్య కేరళ ప్రజలకు నిజమైన ప్రత్యామ్నాయం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని మంత్రి స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, సెక్యులర్ విలువలను కాపాడగల శక్తి కాంగ్రెస్‌కే ఉందని, ఈ ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పుతో కాంగ్రెస్ కూటమికి విజయం అందిస్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయాలి...

కుటుంబానికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ అక్రమాలకు పాల్పడిందని ఆరోపిస్తూ, దీనిపై సభా సంఘం లేదా హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఇదే విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు లేఖ రాశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వ ఆధారాలతోనే హరీశ్ రావు ఈ కుంభకోణాన్ని బయటపెట్టారని అన్నారు. ఇతర కంపెనీలపై కఠిన చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం, మంత్రి కుటుంబ సంస్థపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ కంపెనీతో మంత్రి భార్య, కుమారుడు, సోదరుడికి ప్రత్యక్ష సంబంధాలున్నాయని, 2020-22 మధ్య పొంగులేటి ఛైర్మన్‌గా ఉన్నారని కేటీఆర్ గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మంత్రి పొంగులేటిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఈ వ్యవహారంలో సీఎంకు కూడా ప్రమేయం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సభా సంఘాన్ని ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో గవర్నర్‌కు ఫిర్యాదు చేసి, ఈ అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళతామని హెచ్చరించారు.

## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మేనకా గాంధీ

ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు మేనకా గాంధీకి వివరించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వీధికుక్కల స్టెరిలైజేషన్ కార్యక్రమ వివరాలను ఆమెకు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా గోవుల సంరక్షణకు ప్రభుత్వం ఇప్పటికే పటిష్ఠమైన ప్రణాళికలు రూపొందించిందని తెలిపారు. ఎన్.కె. పల్లిలో ఆధునిక వసతులతో విశాలమైన ప్రాంగణంలో గోశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశామని వివరించారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో, ముఖ్యంగా ఆలయాల సమీపంలో గోశాలలను నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని ఆయన వెల్లడించారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల పట్ల మేనకా గాంధీ సంతృప్తి వ్యక్తం చేసినట్లు సీఎం కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. జంతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఆమె ప్రశంసించారు. ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కాగా, శనివారం నగర పర్యటనలో భాగంగా మేనకా గాంధీ ఒక యానిమల్ అంబులెన్స్‌ను ప్రారంభించారు. అనంతరం బేగంబజార్‌లో నిర్మాణంలో ఉన్న మల్టీ స్పెషాలిటీ యానిమల్ ఆసుపత్రి పనులను పరిశీలించారు. 27 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఈ ఆసుపత్రి నిర్మాణం పూర్తికానుండటంపై ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

## రాష్ట్రాలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక సూచన


ఆయన తోసిపుచ్చారు. ఇంధన కొరత భయంతో పెట్రోల్ బంకులు, గ్యాస్ ఏజెన్సీల వద్ద క్యూ కట్టవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దేశంలో మళ్లీ లాక్‌డౌన్ విధించే ప్రసక్తే లేదని, కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దానిని నమ్మవద్దని కోరారు. గతంలో కొన్ని కంపెనీలకు సరఫరాలో సాంకేతిక సమస్యలు తలెత్తిన మాట వాస్తవమేనని, అయితే ప్రస్తుతం ఆ సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యాయని వెల్లడించారు. ఇంధన సరఫరా వ్యవస్థ పూర్తిగా గాడిన పడిందని, ప్రజలు అనవసరంగా ఇంధనాన్ని నిల్వ చేసుకోవద్దని సూచించారు.

## గల్ఫ్ దేశాలకు ప్రధాని మోదీ కృతజ్ఞతలు..

## కష్టకాలంలో అండగా నిలిచాయని ప్రశంస

భారతీయులను తమ దేశాల మీదుగా స్వదేశానికి పంపేందుకు గల్ఫ్ దేశాలు చూపిన చొరవ మరువలేనిదని ప్రధాని అన్నారు. ఈ సంక్షోభ సమయంలో దుబాయ్, అబుదాబీ, మస్కట్ విమానాశ్రయాలు భారతీయుల తరలింపునకు కీలక కేంద్రాలుగా మారాయి. ముఖ్యంగా ఇరాన్ నుంచి భారతీయులను ఒమన్ మీదుగా తీసుకొచ్చేందుకు ప్రత్యేక అనుమతులు మంజూరు చేయడం వారి సహకారానికి నిదర్శనమని పేర్కొన్నారు. గల్ఫ్ దేశాలతో భారత్‌కు ఉన్న బలమైన దౌత్య సంబంధాల వల్లే ఎలాంటి ఆటంకాలు లేకుండా వేలాది మందిని సురక్షితంగా తీసుకురాగలిగామని ప్రధాని మోదీ వివరించారు. "కష్టకాలంలో ఆదుకున్న గల్ఫ్ దేశాల నాయకులకు భారత్ ఎప్పటికీ రుణపడి ఉంటుంది" అని ఆయన వ్యాఖ్యానించారు. అదేవిధంగా, గల్ఫ్ ప్రాంతంలో నివసిస్తున్న లక్షలాది మంది భారతీయ కార్మికులు, వారి కుటుంబాల భద్రతను పర్యవేక్షిస్తున్న ఆయా దేశాల ప్రభుత్వాలకు కూడా ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు.

## భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా గోదావరి పుష్కరాలు



పరివాహక ప్రాంతంలోని ఆలయాలు, పుష్కరఘాట్ల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం, దానికితోడు శాసనసభ సమావేశ హాలులో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. 2027 జూన్ గోదావరి పుష్కరాలు పూర్తి చేయాల్సిన పనులపై చర్చించారు. అందుకోసం రూపొందించిన ప్రణాళికలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. వాటిపై ముఖ్యమంత్రి గారు అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా, పుష్కరాల నిర్వహణకు అనువైన ప్రదేశాలను గుర్తించడానికి ఇంజనీర్లతో టెక్నికల్ కమిటీని నియమించాలని. ఈ కమిటీ క్షేత్రస్థాయిలో నిర్వహించి వచ్చే 15 లేదా 20 రోజుల్లో నివేదికను సమర్పించాలని చెప్పారు. ఇంజనీర్ల కమిటీ నివేదికను అధికారుల కమిటీ పరిశీలించి, పూర్తి అంచనాలతో నివేదిక రూపొందించి మంత్రివర్గ ఉప సంఘానికి పంపించాలని, ఉప సంఘం ఆమోదించిన తర్వాత గోదావరి పుష్కరాల సమగ్ర ప్రణాళికపై మంత్రిమండలి తుదినిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. పుష్కరాల కోసం శాశ్వత, తాత్కాలిక పనులను ప్రాధాన్యత పూర్తి చేసేలా ప్రణాళికలు ఉండాలని సూచించారు. వివిధ విభాగాల మధ్య సమన్వయ లోపం తలెత్తకుండా ప్రజా భవన్‌లో ప్రత్యేకంగా వార్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలని. పుష్కరాల ఏర్పాట్లలో భాగంగా ప్రధాన దేవాలయాలు, పర్యాటక ప్రదేశాల్లో ఘాట్ల నిర్మాణం, విస్తరణ చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా ప్రాంతాలను సందర్శించే భక్తులు, పర్యాటకులకు ఇబ్బందులు రాకుండా ప్రాంతాల మధ్య కనెక్టివిటీ సరిగా ఉండేలా చూసుకోవాలని చెప్పారు. బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానం అభివృద్ధి, ఆలయ విస్తరణకు సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను ఈ సందర్భంగా అధికారులు వివరించారు, ముఖ్యమంత్రి గారు పలు సూచనలు చేశారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రులు కొండా సురేఖా, తుమ్మల, పొన్నం, మంత్రి అడ్లూరి , ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి , ఇతర ప్రజా ప్రతినిధులు, సి ఎస్ కె. రామకృష్ణారావు తో పాటు ఉంటుంది.

# కేటీఆర్ తో రేవంత్ రెడ్డి కుమ్మక్కు

ఒక్కటా? కాదా? తేల్చుకోవాలి.

కాళేశ్వరంపై మాత్రమే సీబీఐ విచారణ జరపాలని రేవంత్ రెడ్డి కోరుతున్నారు. మరి మిగితా అవినీతి కేసుల పరిస్థితి ఏంది? పోనీ కాళేశ్వరంపై విచారణ జరపాలని భావిస్తే... లక్ష కోట్ల రూపాయలకుపైగా అవినీతి జరిగిందని రేవంత్ రెడ్డే చెప్పారు కదా? మరి సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డకు సంబంధించి రూ.9 వేల కోట్ల అవినీతిపైనే సీబీఐ విచారణ జరపాలని ఎందుకు పట్టుపడుతున్నట్లు? అందులోనే హరీష్ పాత్ర ఉన్నట్లు రేవంత్ రెడ్డి భావిస్తున్నడు. అందుకే వాటికే పరిమితం చేస్తున్నారే తప్ప లక్ష కోట్ల అవినీతిపై విచారణ చేయిస్తే కేసీఆర్ కుటుంబం పాత్ర ఉందని భావించే నోరు మెదపడం లేదు. బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ నామ్ కే వాస్తే సీఎం. పాలన అంతా కేటీఆర్ దే కదా? ఆనాడు రేవంత్ రెడ్డిని జైలుకు పంపించిన సంగతి మర్చిపోయిండు. ఆ పౌరుషం, రోషం కూడా పోయింది. ఎందుకంటే ఇద్దరి మధ్య డీల్ కుదిరింది. ఇకపై కేసీఆర్, కేటీఆర్ ల అవినీతిపై విచారణ జరిపే అవకాశమే లేదు.

మైన్స్ స్కాం జరిగిందని విచారణ అంటున్నారు... ఎందుకంటే మీరు పదేళ్లు దోచుకున్నారు..ఇగ మేం దోచుకుంటాం.. నోరు మెదపవద్దు. అని భయపెట్టడానికే ఈ తూతూ మంత్రపు విచారణ అని చెబుతున్నారే తప్ప సీఎం రేవంత్ రెడ్డికి నిజంగా చిత్తశుద్ధి లేనేలేదు. కాంగ్రెస్ చెప్పినట్లే బీజేపీ ఆడుతుందని చెప్పడం సిగ్గు చేటు. కేటీఆర్ అతిపెద్ద అవినీతిపరుడు. బీఆర్ఎస్ పాలనలో జరగని అవినీతి ఏమైనా ఉందా? కేటీఆర్ పెద్ద అవినీతి పరుడని తెలిసినా రేవంత్ రెడ్డి ఎందుకు కాపాడుతున్నారు? కేటీఆర్ కు, రేవంత్ కు మధ్య ఉన్న ఒప్పందం ఏమిటి?

బీఆర్ఎస్, బీజేపీ పొత్తు జరగని పని. కుటుంబ పాలనకు బీజేపీ వ్యతిరేకం. కేసీఆర్ కుటుంబ అవినీతిని భూస్థాపితం చేయాలనే ఉద్దేశంతోనే మేం పోరాడినం. ఆ పార్టీని ఓడించినం. నరేంద్రమోదీ ఇటీవల జరిగిన సమావేశంలో రాజకీయ కుటుంబ వారసులకు టిక్కెట్లు ఇవ్వబోమని తేల్చి చెప్పారు. అట్లాంటప్పుడు అవినీతి కుటుంబ పార్టీతో మేం పొత్తు ఎందుకు పెట్టుకుంటాం?

డీలిమిటేషన్ పై....

డీలిమిటేషన్ చేస్తామనే సరికి, 33 శాతం మహిళా రిజర్వేషన్లను అమలు చేస్తామని చెప్పే సరికి రేవంత్ రెడ్డిలో డిప్రెషన్ మొదలైంది. దక్షిణాది, ఉత్తరాధి అనే తేడా ఉండదు. బీజేపీకి అన్ని ప్రాంతాలు సమానమే. ఒక విధానం ప్రకారం ముందుకు వెళతామే తప్ప మరొకటి ఉండదు. ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో డబ్బులు సమకూరుస్తున్నదే రేవంత్ రెడ్డి. ఈసారి కర్నాటక నుండి డబ్బులు వెళ్లగడం లేదు. డీకే శివకుమార్ డబ్బులు పంపడం లేదు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు బీజేపీకి అనుకూలం. కాంగ్రెస్ ఏ ఒక్క రాష్ట్రంలోనూ గెలిచే అవకాశమే లేదు. అసోం, బెంగాల్ లో బీజేపీ అధికారంలోకి వస్తుంది. తమిళనాడులో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తుంది. కేరళలనూ బీజేపీ మంచి ఫలితాలను సాధిస్తుంది. సర్వేలన్నీ మాకు అనుకూలంగా ఉన్నాయి. మొన్న అసోం పోయి వచ్చిన. స్థానిక ప్రజలను అడుగుతున్నా. ఎక్కడికి పోయినా బీజేపీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని చెబుతున్నారు. సామాన్య ప్రజలను అడిగినా బీజేపీయే అధికారంలోకి వస్తుందని చెబుతున్నారు.

# తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే జీతంలో 15 శాతం కట్...

వ్యవహరించనుంది. అలాంటి వారి జీతంలో 15 శాతం వరకు కోత విధించేందుకు ఉద్దేశించిన కీలక బిల్లును ఆదివారం తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ప్రభుత్వ, ప్రైవేట్ రంగ ఉద్యోగులతో పాటు ప్రజాప్రతినిధులకు కూడా ఈ చట్టం వర్తించనుంది. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ, వయోవృద్ధుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సభలో "తెలంగాణ ఎంప్లాయిస్ అకౌంటబిలిటీ అండ్ మానిటరింగ్ ఆఫ్ పేరెంటల్ సపోర్ట్ బిల్లు, 2026"ను ప్రవేశపెట్టగా, సభ్యులందరూ దీనికి మద్దతు తెలిపారు. ఈ కొత్త చట్టం ప్రకారం, తల్లిదండ్రులను పట్టించుకోవడం లేదని తేలిన ఉద్యోగుల స్థూల జీతం (గ్రాస్ శాలరీ) నుంచి 15 శాతం కోత విధిస్తారు. ఈ మొత్తాన్ని నేరుగా వారి తల్లిదండ్రులకు చెల్లిస్తారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, వృద్ధ తల్లిదండ్రులకు రక్షణ కల్పించడంలో ఈ బిల్లు ఒక చరిత్రాత్మక ముందడుగు అని అభివర్ణించారు. సమాజంలో మానవ సంబంధాలు, బంధుత్వాలు బలహీనపడి, కేవలం సంపాదన, భౌతిక సుఖాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "కన్నవారు కన్నీరు పెట్టే పరిస్థితి రావడం సమాజానికి మంచిది కాదు. తల్లిదండ్రులను గౌరవించని వారిలో భయం కలిగించేందుకే ఈ చట్టాన్ని తీసుకొచ్చాం" అని సీఎం స్పష్టం చేశారు. 2007లో కేంద్రం చట్టం తెచ్చినా ఆశించిన ఫలితాలు రాలేదని, అందుకే ఈ బిల్లును ఒక సామాజిక బాధ్యతగా తీసుకొచ్చామని తెలిపారు. "ఏ ఒక్క తల్లి లేదా తండ్రి తమ చివరి రోజుల్లో నిరాశ్రయులు కాకూడదన్నదే మా ఉద్దేశం" అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

నా ఆవేదనే ఈ కొత్త చట్టం: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఈ సమాజంలో ఏ కుటుంబంలోనూ తల్లిదండ్రులు అనాథలుగా మిగిలిపోకూడదన్న బలమైన సంకల్పంతోనే ఈ రోజు శాసనసభలో ఒక కీలకమైన బిల్లును ప్రవేశపెట్టాం. వృద్ధాప్యంలో కన్నవారికి అండగా నిలవాలనే బాధ్యత, భావోద్వేగంతో ఆలోచించి "తెలంగాణ ఎంప్లాయిస్ అకౌంటబిలిటీ, మానిటరింగ్ ఆఫ్ పేరెంటల్ సపోర్ట్ బిల్లు – 2026"ను సభ ముందుకు తీసుకొచ్చాం. తల్లిదండ్రుల పట్ల భక్తి లేనివారిలో భయాన్ని కలిగించడమే ఈ చట్టం ఉద్దేశం. ఈ రోజుల్లో మనిషి బంధాలు, అనుబంధాలను మరిచిపోయి భౌతిక సుఖాల కోసం పాకులాడుతున్నాడు. చివరికి పేగుబంధాన్ని కూడా విస్మరిస్తున్నాడు. కన్నవారి కన్నీళ్లు ఈ సమాజానికి అస్సలు మంచిది కాదు. పిల్లలు, మహిళల రక్షణ కోసం మన దేశంలో ఎన్నో చట్టాలున్నాయి. కానీ వృద్ధుల సంరక్షణ విషయంలో ఉన్న చట్టాలు సరిపోవడం లేదు. బతికున్నప్పుడు గుక్కెడు మెతుకులు పెట్టని బిడ్డలు, వారు పోయాక ఆస్తుల కోసం కొట్లాడుకోవడం చూస్తుంటే చాలా బాధగా ఉంటుంది. పురాణాల్లో శ్రవణ కుమారుడు తల్లిదండ్రుల సేవకే జీవితాన్ని అంకితం చేశాడు. మనందరం ఆయన్ను ఆదర్శంగా తీసుకుంటే ఇలాంటి చట్టాల అవసరమే రాదు. కానీ నేటి పరిస్థితులు అలా లేవు. వేలకోట్ల సామ్రాజ్యాన్ని నిర్మించిన రేమండ్స్ అధినేత విజయ్ పథ్ సింఘానియా తన ఆస్తినంతా కొడుక్కి రాసిచ్చి, చివరి రోజుల్లో సొంత ఇంటి నుంచి గెంటేయబడి అద్దె ఇంట్లో ఉండాల్సిన దుస్థితిని చూశాం. "పిల్లలకు సర్వస్వం ఇచ్చి నేను పెద్ద తప్పు చేశాను, నాకంటే దారుణమైన స్థితి ఏ తండ్రికీ రాకూడదు" అని ఆయన తన ఆత్మకథలో రాసుకున్న మాటలు మనసును కలిచివేస్తాయి. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాల్లో ఒకరు కాకపోయినా మరొకరు పెద్దవాళ్లను చూసుకునేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. నాకు తెలిసిన ఒక ప్రజాప్రతినిధే తండ్రికి క్యాన్సర్ వస్తే చికిత్స చేయించకుండా నిర్లక్ష్యం చేశాడు. ఇలాంటి వారిని సమాజం బహిష్కరించాలి. అందుకే ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులే కాదు, ప్రజాప్రతినిధులమైన మనల్ని కూడా ఈ చట్టం పరిధిలోకి చేర్చాం. ఈ చట్టంతో అన్ని సమస్యలూ పరిష్కారమవుతాయని నేను చెప్పడం లేదు. కానీ, వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులకు ఒక భరోసా, ధైర్యం ఇవ్వాలన్నదే మా ప్రయత్నం. ఇది ఒక సామాజిక బాధ్యత. అందుకే ఈ బిల్లుకు పార్టీలకు అతీతంగా అందరూ ఏకగ్రీవంగా మద్దతివ్వాలని మనస్ఫూర్తిగా విజ్ఞప్తి చేస్తున్నాను... అంటూ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన భారీ అవకతవకలపై రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ విచారణకు ఆదేశించినా.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావులపై కేంద్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం శాసనసభలో సూటిగా ప్రశ్నించారు. ఈ అంశాన్ని రాష్ట్ర బీజేపీ నేతలు కేంద్రం వద్ద ప్రస్తావించాలని ఆయన సూచించారు. సలహాలు ఇచ్చి సభ నుంచి పారిపోవడం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు అలవాటుగా మారిందని ఆయన ఎద్దేవా చేశారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై వచ్చిన అవినీతి, అక్రమ మైనింగ్ ఆరోపణలపై సభా సంఘం (హౌస్ కమిటీ) వేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. సభ సజావుగా సాగేందుకు ప్రభుత్వం ఈ డిమాండ్‌కు అంగీకరించాలని బీజేపీ సభ్యుడు వెంకటరమణారెడ్డి సూచించారు. దీనిపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్, బీజేపీలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్‌కు ఏటీఎంగా మారిందని మేం మాత్రమే కాదు, దేశ ప్రధాని, కేంద్ర హోంమంత్రి సహా బీజేపీ నేతలందరూ ఆరోపించారు. కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగిస్తే 48 గంటల్లో కేసీఆర్, హరీశ్‌రావులను జైల్లో పెడతామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గట్టిగా చెప్పారు. వారి మాటలను నమ్మే మేము కేసును సీబీఐకి అప్పగించాం. కానీ నెలలు గడుస్తున్నా కేసీఆర్, హరీశ్‌రావులపై కేంద్రం ఎలాంటి చర్యలూ తీసుకోలేదు" అని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కయ్యాయని, పార్లమెంట్ ఎన్నికల్లో సీట్లు, ఓట్లు పంచుకున్నాయని ఆయన ఆరోపించారు. ముందుగా కాళేశ్వరం కేసులో కేసీఆర్, హరీశ్‌రావులకు శిక్ష పడేలా చూసిన తర్వాత బీజేపీ నేతలు సలహాలు ఇస్తే బాగుంటుందని ఆయన చురక అంటించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావుపై సీఎం రేవంత్ సంచలన ఆరోపణలు చేశారు. "మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్‌లోని ప్రైవేట్ పరిశ్రమల యజమానులను హరీశ్‌రావు తమ్ముడు మహేశ్‌రావు బెదిరించి 'ధరణి' పోర్టల్ ద్వారా వందల ఎకరాల భూమిని తన పేరు మీదకు మార్చుకున్నారు. హరీశ్‌రావు ఒప్పుకుంటే ఈ విషయంపై సభా సంఘం వేయడానికి మేము సిద్ధంగా ఉన్నాం. కేటీఆర్, వెంకటరమణారెడ్డికి హరీశ్‌రావు నిజాయితీపరుడని నమ్మకం ఉంటే, ఈ విచారణకు అంగీకరించాలి," అని సవాల్ విసిరారు. మరోవైపు, అక్రమ మైనింగ్ ఆరోపణలపై సభను బీఆర్ఎస్ అడ్డుకోవడంపై అధికార పక్ష సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. 2014 నుంచి జరిగిన అక్రమ మైనింగ్‌పై ఇప్పటికే సీబీసీఐడీ విచారణకు ఆదేశించి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకుందని తెలిపారు. ప్రభుత్వమే విచారణకు ఆదేశించిన తర్వాత మళ్లీ సభా సంఘం అవసరం లేదని శాసనసభా వ్యవహారాల మంత్రి డి. శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

# ఆ బాధ్యతను లోకేశ్ కు అప్పగిస్తున్నా

సందర్భంగా ఆదివారం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన సభలో చంద్రబాబు ప్రసంగించారు. ఈసారి వినూత్నంగా వేదికపై కార్యకర్తలను కూర్చోబెట్టి, సీనియర్ నేతలు సభికుల్లో కూర్చోవడం ద్వారా 'కార్యకర్తే అధినేత' అనే నినాదానికి ఆచరణాత్మక రూపాన్ని ఇచ్చారు. భవిష్యత్తులో పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికే పదవులు వస్తాయని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. "రాబోయే రోజుల్లో డీలిమిటేషన్ ప్రక్రియ ద్వారా 50 శాతం సీట్లు పెరగనున్నాయి. 33 శాతం మహిళా రిజర్వేషన్లు అమలు కాబోతున్నాయి. పార్టీ కోసం ఎవరు బాగా పనిచేస్తే వారే ప్రజాప్రతినిధులవుతారు. క్రమశిక్షణతో పనిచేసి పార్టీని బలోపేతం చేయండి" అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలను, నేతలను గుర్తించే కీలక బాధ్యతను పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కు అప్పగిస్తున్నట్టు చంద్రబాబు ప్రకటించారు. టీడీపీ కార్యకర్తలు, నాయకులు వ్యక్తిగత ప్రవర్తన నుంచి ప్రతి అంశంలోనూ పార్టీ బ్రాండ్‌ను నిలిపేలా ఆదర్శంగా ఉండాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ ప్రస్థానాన్ని చంద్రబాబు గుర్తుచేశారు. "టీడీపీ ఆవిర్భావం నుంచి ప్రతి అడుగూ సంచలనమే, ప్రతి నిర్ణయమూ ప్రజాక్షేమమే. నాడు ఇందిరా గాంధీ ప్రభుత్వం ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని అప్రజాస్వామికంగా బర్తరఫ్ చేస్తే, ప్రజలే రోడ్లపైకి వచ్చి ఉద్యమించి తిరిగి అధికారాన్ని కట్టబెట్టారు. 40 ఏళ్ల క్రితం టీడీపీ తెచ్చిన రూ.2కే కిలో బియ్యం పథకమే నేటి జాతీయ ఆహార భద్రతా చట్టానికి స్ఫూర్తి. మహిళలకు ఆస్తి హక్కు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు వంటివి మనమే దేశానికి పరిచయం చేశాం. డ్వాక్రా సంఘాలతో మహిళా సాధికారతకు బాటలు వేశాం. బీసీలకు రాజ్యాధికారం, ఎస్సీలకు వర్గీకరణ, ఎస్టీలు, మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేశాం" అని వివరించారు. పార్టీ ప్రస్థానంలో ఎన్నో సంక్షోభాలను, సవాళ్లను ఎదుర్కొన్నామని చంద్రబాబు అన్నారు. "టీడీపీని ఫినిష్ చేస్తామన్న వారే ఫినిష్ అయ్యారు. ఎంతోమంది కార్యకర్తలు త్యాగాలు చేశారు, ప్రాణాలు కోల్పోయారు. నాపై అలిపిరిలో హత్యాయత్నం జరిగింది. 2019-24 మధ్య కాలంలో నన్ను కూడా అక్రమంగా జైల్లో పెట్టారు. గత ప్రభుత్వ విధ్వంసంపై లోకేశ్ యువగళం పాదయాత్రను అడుగడుగునా అడ్డుకున్నారు. అయినా కార్యకర్తల అండతోనే ముందుకు సాగాం. ఇన్నేళ్ల ప్రస్థానం, నేటి ఈ అధికారం అంతా కార్యకర్తల త్యాగాల ఫలితమే" అని భావోద్వేగంగా ప్రసంగించారు. చంద్రయ్య అనే కార్యకర్త త్యాగాన్ని గుర్తుపెట్టుకుని, ఆయన కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చామని ఈ సందర్భంగా గుర్తుచేశారు. 2024 ఎన్నికల్లో బీజేపీ-జనసేనతో కలిసి చారిత్రక విజయం సాధించామని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కార్యకర్తలు కాలర్ ఎగరేసేలా పాలన అందిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. "సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశాం. దేశంలోనే ఎవరూ ఇవ్వని విధంగా రూ.4,000 సామాజిక పెన్షన్ ఇస్తున్నాం. తల్లికి వందనం, స్త్రీ శక్తి వంటి పథకాలను అమలు చేస్తున్నాం. డీఎస్సీ, పోలీస్ రిక్రూట్‌మెంట్ చేపట్టాం. తాజాగా 10 వేల పోస్టులతో జాబ్ క్యాలెండర్ ఇచ్చాం. చెప్పినట్టుగానే 20 లక్షల ఉద్యోగాలు కల్పించే దిశగా పరిశ్రమలను ఆకర్షిస్తున్నాం. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇచ్చి, నిలబెట్టుకున్నాం. ఈ ఏడాది కూడా పెంచం, భవిష్యత్తులోనూ పెంచబోం" అని స్పష్టం చేశారు. రాష్ట్ర భవిష్యత్ ప్రణాళికపై చంద్రబాబు స్పష్టతనిచ్చారు. "పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాం. అమరావతిలో గతంలో ప్రారంభించిన పనులను 2028 ఆగస్టు నాటికి పూర్తి చేసి ప్రధాని చేతుల మీదుగా ప్రారంభిస్తాం. అమరావతి దేవతల రాజధాని కాబట్టి కొందరు రాక్షసులకు ఇష్టం లేదు. ఇక మూడు ముక్కలాట లేదు. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అదే అమరావతి" అని పునరుద్ఘాటించారు. కార్యకర్తలు నిత్యం ప్రజల్లో ఉంటూ, వైసీపీ తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈసారి ఆవిర్భావ దినోత్సవ సభలో ఒక ప్రత్యేకత చోటుచేసుకుంది. 'కార్యకర్తే అధినేత' అనే నినాదాన్ని ఆచరణలో చూపిస్తూ, పార్టీ కోసం కష్టపడిన 19 మంది సామాన్య కార్యకర్తలను వేదికపై ఆసీనులను చేశారు. ముఖ్యమంత్రి, మంత్రులు, సీనియర్ నాయకులు సభికుల మధ్య కూర్చున్నారు. సభా నిర్వహణ బాధ్యతలను యువ నాయకురాలు కావలి గ్రీష్మకు అప్పగించారు. ఈ సందర్భంగా అండమాన్ నికోబార్ దీవుల నుంచి టీడీపీ నేతలు వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. అంతకుముందు, చంద్రబాబు పార్టీ జెండాను ఆవిష్కరించి, ఎన్టీఆర్ విగ్రహానికి నివాళు లర్పించారు. పార్టీ బలోపేతానికి పునరంకితమవుతామని కార్యకర్తలతో కలిసి ఆయన ప్రతిజ్ఞ చేశారు.

## సీఎం, మంత్రుల నియోజకవర్గాలకే నిధులు

### - ఎమ్మెల్యే కోమటిరెడ్డి ఆవేదన

**హైదరాబాద్ వెలుతురు మార్చి 29:**

సీఎం, మంత్రుల నియోజకవర్గాలకే నిధులు మంజూరవుతు న్నాయని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే నియోజకవర్గాలకు నిధులు రావడం లేదని పేర్కొన్నారు. సోషల్ మీడియా మార్కెటింగ్ ఎమ్మెల్యేలకు ప్రియారిటి ఇవ్వాలని, ప్రియారిటి బేస్‌గా వెంటనే పూర్తయ్యే ప్రాజెక్టులకు నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మునుగోడు నియోజకవర్గంలో ఉన్న ఫ్లోరైడ్ ప్రపంచంలో ఎక్కడా లేదని, మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి శ్రద్ధ తీసుకొని ప్రాజెక్టులు పూర్తి చేస్తారని కోరుతున్నానని ఆశాభావం వ్యక్తం చేశారు. ఖమ్మంలో ముగ్గురు మంత్రులు ఉన్నారు. ఎన్ని నిధులు వచ్చినా అక్కడికి వెళ్తున్నాయనేది బయట జరుగుతున్న ప్రచారమని, అందరినీ సమానంగా వివక్ష చూపకుండా అందరిని సమానంగా చూడాలని విజ్ఞప్తి



చేశారు. అన్ని నియోజకవర్గాల మీద శ్రద్ధచూపి అభివృద్ధికి నిధులు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 40శాతం మెస్ చార్జీలు పెంచినప్పటికీ ఆహారంలో నాణ్యత లేదని ఆరోపించారు. క్షేత్రస్థాయిలో మానిటరింగ్ చేయాల్సిన అవసరం ఉందని, బడ్జెట్‌లో విద్యకు అత్యంత తక్కువ కేటాయించారని వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల విషయంలో నాణ్యమైన ఆహారం విషయంలో మానిటరింగ్ ఉండేలా వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు.

వెలుతురు

# మహిళా సాధికారత దిశగా ఒక భారీ ముందడుగు

## - మహాలక్ష్మి పథకం ద్వారా 10,000 కోట్ల పొదుపు

**హైదరాబాద్ వెలుతురు మార్చి 29:**

గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ అనుముల చే ప్రారంభించబడిన 'మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం', తెలంగాణ వ్యాప్తంగా మహిళల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తోంది. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో... మహిళలకు ఉచిత, సురక్షితమైన మరియు అందుబాటులో ఉండే ప్రయాణ సౌకర్యం; ఉద్యోగాలు, విద్య మరియు ఆరోగ్య సేవలకు మెరుగైన ప్రాప్యత లభిస్తున్నాయి. ప్రతిరోజూ లక్షలాది మంది మహిళలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు. "ఇది కేవలం ప్రయాణ సౌకర్యం మాత్రమే కాదు... మహిళా సాధికారతకు మరియు ఆర్థిక స్వేచ్ఛకు ఒక మార్గం" అని ఈ పథకం గురించి అభివర్ణిస్తున్నారు. మహిళల జీవితాల్లో మార్పుకు చోదక శక్తిగా నిలుస్తూ, వారి ఆర్థిక స్వాతంత్ర్యాన్ని బలోపేతం చేస్తున్న తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక 'మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం' ఒక కీలక మైలురాయిని అధిగమించింది. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (౧+ూ=ుజ) గణాంకాల ప్రకారం, రాష్ట్రవ్యాప్తంగా మహిళలు తమ ప్రయాణ ఖర్చుల రూపంలో మొత్తం ₹10,000 కోట్లు ఆదా చేసుకున్నారు. డిసెంబర్ 9, 2023న ప్రారంభమైన ఈ పథకం ద్వారా, దాదాపు 28 నెలల కాలంలో, రాష్ట్రవ్యాప్తంగా మహిళా ప్రయాణికులు 290 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు చేశారని ౧+ూ=ుజ వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి తెలిపారు. ముఖ్యంగా మధ్యతరగతి మరియు దిగువ ఆదాయ వర్గాలకు చెందిన మహిళలువిద్యార్థులు మరియు కార్మికులతో సహాగతంలో ప్రయాణాల కోసం నెలకు ₹1,500 నుండి ₹2,500 వరకు ఖర్చు చేసేవారని, ఇప్పుడు వారు ఆ మొత్తాన్ని ఆదా చేసుకోగలుగుతున్నారని ఆయన పేర్కొన్నారు. మొత్తం ₹10,000 కోట్ల పొదుపు అనేది మహిళల పెరుగుతున్న ఆర్థిక స్వాతంత్ర్యానికి ఒక బలమైన సూచికగా నిలుస్తోంది. ఈ పథకం అమలు తర్వాత, =ుజ బస్సుల్లో మహిళా ప్రయాణికుల వాటా గణనీయంగా పెరిగింది; ఇది 40% నుండి 67% పైకి చేరింది, సగటున ప్రతిరోజూ 35 లక్షల మంది మహిళా ప్రయాణికులు బస్సుల్లో రాకపోకలు సాగిస్తున్నారు. ఉచిత టికెట్ల ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం ౧+ూ=ుజకి తిరిగి చెల్లిస్తోందని, తద్వారా ఉద్యోగుల జీతాలు మరియు నిర్వహణ ఖర్చులతో సహా సంస్థ యొక్క ఆర్థిక స్థిరత్వానికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని వీణ తెలిపారు. 'ప్రజా ప్రభుత్వం' ఏర్పడిన 48 గంటల్లోనే ఈ పథకాన్ని ప్రారంభించడం పట్ల, అప్పటి నుండి మహిళా సాధికారతను పెంపొందించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుండటం పట్ల రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సంతృప్తి వ్యక్తం చేశారు. 290 కోట్ల ప్రయాణాలు మరియు ₹10,000 కోట్ల పొదుపు అనే ఈ కీలక మైలురాయిని సాధించినందుకు ఆయన మహిళలకు అభినందనలు తెలిపారు. ఈ పథకాన్ని విజయవంతంగా అమలు చేయడంలో నిరంతరం కృషి చేస్తున్న ౧+ూ=ుజ సిబ్బందిని కూడా మంత్రి అభినందించారు. ఈ చౌరవ ఉపాధి, విద్య, ఆరోగ్య సంరక్షణ మరియు మతపరమైన ప్రయాణాలకు ప్రాప్యతను మెరుగుపరిచిందని, మహిళలు ప్రాంతాల మధ్య స్వేచ్ఛగా ప్రయాణించడానికి వీలు కల్పించిందని ఆయన పేర్కొన్నారు.



### మెరుగైన సౌకర్యం కోసం స్మార్ట్ కార్డులు

ఈ పథకాన్ని మరింత క్రమబద్ధీకరించడానికి మరియు ఖచ్చితమైన డేటా ట్రాకింగ్‌ను నిర్ధారించడానికి, టీజీఎస్‌ఆర్టీసీహెచ్‌క్యూ త్వరలో మహిళా ప్రయాణికుల కోసం చిప్ ఆధారిత స్మార్ట్ కార్డులను ప్రవేశపెట్టనుంది. దీనివల్ల ఆధార్ కార్డులు చూపించాల్సిన అవసరం తొలగిపోతుంది మరియు ఉచిత ప్రయాణ సేవలను పొందడం సులభతరం అవుతుంది. పెరిగిన డిమాండ్‌ను నిర్వహించడానికి అదనపు బస్సులను కూడా ప్రవేశపెడుతున్నారు. ఈ పథకం ప్రస్తుతం సుమారు 81% టీజీఎస్‌ఆర్టీసీ సర్వీసులలో అమలులో ఉంది, వాటిలో: పల్లెవెలుగు (3278 బస్సులు), జిల్లా ఎక్స్‌ప్రెస్ (2039 బస్సులు), సిటీ ఆర్డినరీ (1829 బస్సులు), సిటీ మెట్రో ఎక్స్‌ప్రెస్ (1044 బస్సులు), తెలంగాణ వ్యాప్తంగా మహిళలకు సురక్షితమైన, గౌరవప్రదమైన మరియు అందుబాటులో ఉండే రవాణాను అందించడంలో భాగస్వామి అయినందుకు టీజీఎస్‌ఆర్టీసీ గర్విస్తోంది. నిరంతర మద్దతు ఇస్తున్నందుకు ప్రభుత్వానికి మరియు తమపై నమ్మకం ఉంచిన ప్రయాణికులకు కార్పొరేషన్ ధన్యవాదాలు తెలిపింది. మహాలక్ష్మి పథకం కేవలం ఉచిత ప్రయాణ పథకం మాత్రమే కాదు, రాష్ట్ర ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించే దిశగా తీసుకున్న ఒక పరివర్తనాత్మక చర్య. ఇది తెలంగాణ ప్రగతిలో ఒక చారిత్రాత్మక విజయంగా నిలుస్తుంది.

# విద్వేషపు విత్తనాలు: నాయకుల నాలికపై సాగుతున్న చీలిక రాజకీయం



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

*ప్రజాస్వామ్యం అంటే కేవలం ఐదేళ్లకోసారి వేసే ఓటు ముద్ర కాదు. అది ఒక నిరంతర సంభాషణ. ఒక సామూహిక జీవన యానం. కానీ, నేడు రాజకీయం అంటే మాటల యుద్ధం గా మారిపోయింది. నాయకుడి నోటి వెంట వచ్చే ఒక పరుష పదం సమాజపు పునాదులను కదిలిస్తోంది. మన ప్రజాస్వామ్య సౌధం ఈ విద్వేషపు సెగలను తట్టుకోగలదా?మన తెలుగు నేల సంస్కృతికి, సంప్రదాయానికి పెట్టింది పేరు. దేశ భాషలందు తెలుగు లెస్స అని చాటిన ఈ గడ్డపై, నేడు రాజకీయ వేదికల నుండి వినవస్తున్న భాష వింటే గుండె తరుక్కుపోతోంది. ఒకప్పుడు సర్వేపల్లి రాధాకృష్ణన్ వంటి మహనీయులు తమ వాగ్ధాటితో ప్రపంచ వేదికలపై భారతీయ జ్ఞాన జ్యోతిని వెలిగించారు. మాట అనేది చీకటిని చీల్చే కాంతి కిరణంలా ఉండాలని వారు ఆకాంక్షించారు. కానీ, నేటి పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి.రాజకీయ నాయకుల ప్రసంగాలు నేడు జ్ఞానాన్ని పంచడం లేదు సరే కదా, సమాజంలో విషాన్ని చిమ్ముతున్నాయి.*

కులాల మధ్య కుంపట్లు పెట్టడం, మతాల మధ్య చిచ్చు రేపడం, ప్రాంతీయ అహంకారాలను రెచ్చగొట్టడం ఒక వ్యూహంగా మారిపోయింది. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ ఈ పదజాలం మరింత పదును దేలుతోంది. ఇది కేవలం యాదృచ్ఛికంగా జరుగుతున్న పొరపాటు కాదు, ఇదొక లోతైన, ప్రమాదకరమైన పొలిటికల్ డిజైన్ నాయకుని ఒక్క మాట వేయి గుండెలను కదిలించగలదు కానీ అదే మాట వేయి కుటుంబాలను విడదీయగలదు.పాత రోజుల్లో నాయకుడు ఒక సభలో మాట్లాడితే, అది మరుసటి రోజు పేపర్లో వచ్చే వరకు ప్రజలకు తెలిసేది కాదు. కానీ ఇప్పుడు సోషల్ మీడియా యుగం. స్మార్ట్‌ఫోన్ ప్రతి చేతిలోనూ ఒక శక్తివంతమైన సాధనంగా మారింది. ఒక నాయకుడు వేదికపై చేసే రెచ్చగొట్టే వ్యాఖ్య, నిమిషాల వ్యవధిలో కోట్ల మంది మొబైల్ స్క్రీన్లపై ప్రత్యక్షమవుతోంది.ఈ వేగం ఎంత ప్రమాదకరమంటే, వాస్తవాలను సరిచూసుకునే లోపే ఆ మాటలు ప్రజల మెదళ్లలోకి ఇంకిపోతున్నాయి. మత కలహాలు, కుల ఘర్షణలు చాలా సందర్భాల్లో ఒక బాధ్యతారహితమైన నాయకుని ప్రకటనతోనే మొదలవుతున్నాయి. మాట అనే కత్తికి పదును ఎక్కువ. అది శరీరానికి చేసే గాయం కంటే, మనసుకి చేసే గాయం మానడానికి దశాబ్దాలు పడుతుంది.ప్రపంచ చరిత్రను ఒకసారి తిరగేస్తే, ఒక భయంకరమైన సత్యం బోధపడుతుంది. పాలకులు తమ అధికారాన్ని సుస్థిరం చేసుకోవడానికి వాడే ఏకైక మంత్రం విభజించు, పాలించు . బ్రిటీష్ వారు నేర్పిన ఈ విద్యను నేటి నాయకులు పుణికిపుచ్చుకున్నారు. సమాజంలో ఇప్పటికే ఉన్న చిన్న చిన్న భేదాలను భూతద్దంలో చూపిస్తూ, మనం వర్సెస్ వారు అనే కృత్రిమ గోడలను నిర్మిస్తున్నారు. మన తెలుగు రాష్ట్రాల రాజకీయాలనే తీసుకోండి. రాష్ట్ర విభజన సమయం నుండి ఇప్పటి వరకు, నాయకులు వాడిన పదజాలం ప్రజల మధ్య ఎంతటి అగాధాన్ని సృష్టించిందో మనం చూస్తూనే ఉన్నాం. మా ప్రజలు , మీ ప్రజలు అనే విభజన రేఖలు గీస్తూ, ఒకే భాష మాట్లాడే సోదరుల మధ్య మానసిక దూరాన్ని పెంచారు. శారీరక హింస కంటే ఈ మానసిక విభజన అత్యంత ప్రమాదకరమైనది. ఎందుకంటే, ఇది ఒక తరాన్ని మాత్రమే కాదు, రాబోయే అనేక తరాల ఆలోచనా ధోరణిని కలుషితం చేస్తుంది.రాజకీయ నాయకుడు అంటే కేవలం పదవిని అనుభవించే వ్యక్తి కాదు.అతడు ప్రజల గళం కావాలి. ప్రజల మధ్య గోడలు కట్టే మేస్త్రీ కాకూడదు. సభల్లో ప్రత్యర్థులపై వ్యక్తిగత దాడులు చేయడం, మహిళలను చులకన చేస్తూ మాట్లాడటం, అల్పసంఖ్యాక వర్గాల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడం నేడు మాస్ లీడర్ లక్షణాలుగా చెలామణి అవుతున్నాయి.తమ నోటి వెంట అపశబ్దం వచ్చినప్పుడు, నా మాటలను సందర్భం నుండి వేరు చేసి చూపారు (Taken out of conteIt) అని తప్పించుకోవడం నాయకులకు అలవాటైపోయింది. కానీ, ఒకసారి విసిరిన బాణం, నోటి నుండి వచ్చిన మాట వెనక్కి తీసుకోలేము. అవి కలిగించే సామాజిక అశాంతికి బాధ్యత ఎవరు వహిస్తారు?నాయకుల ఈ విషపూరిత భాషకు రెక్కలు తొడుగుతున్నది మన మీడియా సంస్థలే అనడంలో అతిశయోక్తి లేదు. టీఆర్పీ (TRP) అనే మాయలో పడి, చానళ్లు నిర్మాణాత్మక చర్చల కంటే వివాదాస్పద వ్యాఖ్యలకే ప్రైమ్ టైమ్ కేటాయిస్తున్నాయి. ఒక నాయకుడు అభివృద్ధి గురించి గంట సేపు మాట్లాడితే రాని ప్రచారం, ఒక బూతు మాట మాట్లాడితే క్షణాల్లో వస్తుంది.మీడియా కేవలం వార్తలను చేరవేసేది (Messenger) మాత్రమే కాదు, అది సమాజానికి ఒక అద్దం . ఆ అద్దం మురికిగా ఉంటే, సమాజం కూడా తన ముఖాన్ని సరిగ్గా చూసుకోలేదు. బాధ్యతాయుతమైన మీడియా, నాయకుల అప్రజాస్వామ్య భాషను ఖండించే ధైర్యం చేయాలి. అలాగే, సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్, డీప్‌ఫేక్ వీడియోల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాల్సిన బాధ్యత కూడా మీడియాపై ఉంది.మహాత్మా గాంధీ, అంబేద్కర్, నెహ్రూ వంటి మహనీయులు తమ మాటలను దేశాన్ని ఏకం చేయడానికి సిద్ధాంతాలుగా మలిచారు. గాంధీజీ ఒక చిన్న అహింసా వాక్యంతో కోట్లాది మందిని బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా నిలబెట్టారు. అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగ పీఠికలోని సౌభ్రాతృత్వం (Fraternity) అనే పదం నేటికీ మనల్ని ఒక్కటిగా ఉంచుతోంది.కానీ, చరిత్రలో విభజన భాష వల్ల జరిగిన ఘోరాలు కూడా తక్కువేమీ కావు. 1947 దేశ విభజన సమయంలో నాయకులు చేసిన రెచ్చగొట్టే ప్రసంగాలు లక్షలాది మంది ప్రాణాలను బలితీసుకున్నాయి. 1984 అల్లర్లు, 2002 గుజరాత్ ఘటనలు.. ఇవన్నీ రాజకీయ వాచాలత వల్ల రగిలిన నిప్పులే. ఈ పాఠాలను మనం విస్మరిస్తే, చరిత్ర మళ్ళీ పునరావృతమవుతుంది.మాట అనే కత్తి ఒరలో ఉన్నప్పుడు మేలు చేస్తుంది వాడినప్పుడు గాయపరుస్తుంది. నాయకుల తీరు మారాలంటే, ముందుగా ఓటరు ఆలోచన మారాలి. మన నాయకుడు మన కులం వాడు కాబట్టి, లేదా మన పార్టీ వాడు కాబట్టి ఏం మాట్లాడినా చెల్లుతుంది అనుకోవడం మూర్ఖత్వం. విద్వేషాన్ని రగిల్చే నాయకుడిని ఎన్నికల్లో బహిష్కరించే సంస్కృతి రావాలి. అప్పుడే ఏ నాయకుడైనా మాట్లాడే ముందు వందసార్లు ఆలోచిస్తాడు.పాఠశాలలు, కళాశాలల నుండే మాటల నైతికత (Ethics of Speech) గురించి బోధించాలి. యువత సోషల్ మీడియాలో వచ్చే పోస్టులను గుడ్డిగా నమ్మకుండా, విమర్శనాత్మక ఆలోచనను (జతీఠఱఎ్మఖ్రీ ఎ్తుఱఅఅఱఅస్త్ర) అలవర్చుకోవాలి.చట్టాలు కేవలం కాగితాలకే పరిమితం కాకూడదు. విద్వేష ప్రసంగాలు (Hate Speech) చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంలో న్యాయ వ్యవస్థ వెనుకాడకూడదు. భావ ప్రకటన స్వేచ్ఛ అంటే ఎదుటివారిని అవమానించడం లేదా సమాజంలో అశాంతిని రేపడం కాదు. హక్కులతో పాటు బాధ్యతలు కూడా ఉంటాయని సుప్రీంకోర్టు అనేకసార్లు హెచ్చరించింది. ఈ హెచ్చరికలు క్షేత్రస్థాయిలో అమలు కావాలి. మన తెలుగు సమాజం ఒకప్పుడు అన్నదమ్ముల వలె కలిసి మెలిసి ఉందాం అన్న నినాదానికి ప్రతిరూపం. ఆ ఆదర్శవంతమైన సమాజాన్ని మళ్ళీ చూడాలంటే, మన రాజకీయ యవనికపై భాషా సంస్కృతి పెరగాలి.రాజకీయం అంటే ప్రత్యర్థిని అంతం చేయడం కాదు, దేశాభివృద్ధిలో పోటీ పడటం. విభజన కాదు సమావేశం,వైషమ్యం కాదు సమన్వయం, ద్వేషం కాదు సంభాషణ. ఇవే రేపటి నాయకుడి ప్రాథమిక లక్షణాలు కావాలి. ఒక నాయకుడి మాటలో సమాజాన్ని మేల్కొలిపే చైతన్యం ఉండాలి కానీ, ముక్కలు చేసే శక్తి ఉండకూడదు.మాటే మంత్రము మాటే శాస్త్రము . ఆ మాట పవిత్రతను కాపాడటం మన అందరి బాధ్యత. మన చేతుల్లోని ఓటు, మన మనసులోని వివేకం, మన నోటి వెంట వచ్చే నిరసన.. ఇవే మన ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తాయి. మేలుకుందాం మన రేపటి తరాన్ని విద్వేషపు కోరల నుండి కాపాడుకుందాం.



# ఇంధన సంక్షోభం మధ్యలో భారత్ బ్రెజిల్ ఇతనాల్ మార్గం పరిష్కారమా?



మన్నారం నాగరాజు
సామాజిక రాజకీయ విశ్లేషకులు.

*ప్రపంచ రాజకీయ పరిస్థితుల్లో మధ్యప్రాచ్య దేశాల పాత్ర ఎంత కీలకమో మనకు తెలిసిన విషయమే. ముఖ్యంగా ఇరాక్, ఇరాన్ వంటి చమురు సంపద కలిగిన దేశాల్లో యుద్ధాలు జరగడం వల్ల, దాని ప్రభావం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్రంగా పడుతుంది. ఈ పరిస్థితుల్లో అమెరికా వంటి శక్తివంతమైన దేశాలు తమ వ్యూహాత్మక ప్రయోజనాల కోసం జోక్యం చేసుకోవడం వల్ల సమస్య మరింత క్లిష్టమవుతుంది. ఈ నేపథ్యంలో భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు చమురు, గ్యాస్ సరఫరా విషయంలో పెద్ద సవాళ్లు ఎదురవుతున్నాయి ,*

భారతదేశం తన అవసరాలకు అధిక శాతం ముడి చమురును విదేశాల నుండి దిగుమతి చేసుకుంటుంది. ముఖ్యంగా మధ్యప్రాచ్య దేశాలపై అధికంగా ఆధారపడటం వల్ల అక్కడ జరిగే యుద్ధాలు, రాజకీయ అస్థిరతలు నేరుగా మన దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతాయి. ఇరాన్‌పై ఆంక్షలు, ఇరాక్‌లో యుద్ధ పరిస్థితులు లేదా గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరిగినప్పుడు చమురు ధరలు అంతర్జాతీయ మార్కెట్లో పెరుగుతాయి. దాంతో భారతదేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగి రవాణా ఖర్చులు అధికమవుతాయి.


రవాణా ఖర్చులు పెరగడం అనేది కేవలం వాహనదారులకే పరిమితం కాదు; ఇది ప్రతి వస్తువు ధరపై ప్రభావం చూపుతుంది. రైతుల నుంచి మార్కెట్‌కు వచ్చే సరుకుల వరకు, పరిశ్రమల ఉత్పత్తుల నుంచి వినియోగదారుల దైనందిన అవసరాల వరకు అన్నింటి ధరలు పెరుగుతాయి. దీని ఫలితంగా ద్రవ్యోల్బణం, పెరిగి సామాన్య ప్రజల జీవన వ్యయం గణనీయంగా పెరుగుతుంది. ముఖ్యంగా తక్కువ ఆదాయ వర్గాలు ఈ భారాన్ని ఎక్కువగా భరించాల్సి వస్తుంది. ఇంకా ఒక ముఖ్యమైన అంశం ఏమిటంటే, మన దేశం ఇంకా ప్రత్యామ్నాయ ఇంధన వనరుల వైపు పూర్తిగా మళ్లకపోవడం. సౌరశక్తి, వాయుశక్తి, హైడ్రోజన్ వంటి పునరుత్పాదక ఇంధన వనరులు అందుబాటులో ఉన్నప్పటికీ, వాటి వినియోగం పరిమిత స్థాయిలోనే ఉంది. ఫాసిల్ ఫ్యూయల్స్‌పై అధికంగా ఆధారపడటం వల్ల అంతర్జాతీయ మార్కెట్‌లో జరిగే మార్పులకు మనం బలహీనంగా మారుతున్నాం. ఈ పరిస్థితుల్లో భారతదేశం దీర్ఘకాలిక వ్యూహాలను అవలంబించడం అత్యవసరం. దేశీయంగా చమురు నిల్వలను పెంచడం, ప్రత్యామ్నాయ ఇంధన వనరుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం, విద్యుత్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించడం వంటి చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా, వివిధ దేశాలతో చమురు సరఫరా ఒప్పందాలను విస్తరించడం ద్వారా ఒకే ప్రాంతంపై ఆధారపడకుండా చూడాలి. ప్రపంచంలో ఎక్కడైనా యుద్ధం జరిగినా దాని ప్రభావం గ్లోబల్ స్థాయిలో కనిపిస్తుంది. అందులో ముఖ్యంగా చమురు, గ్యాస్ వంటి కీలక వనరుల విషయంలో మరింత తీవ్రతగా ఉంటుంది. భారతదేశం వంటి దేశం ఈ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కోవాలంటే ముందస్తు ప్రణాళికలు, స్వయం సమృద్ధి వైపు అడుగులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం చాలా అవసరం. లేనిపక్షంలో, అంతర్జాతీయ పరిణామాల ప్రభావం వల్ల దేశంలోని సామాన్య ప్రజల జీవనం అతలాకుతలం అవుతుందనేది అనివార్యమైన సత్యంగా మిగిలిపోతుంది.

ఇక అసలు విషయానికి వద్దాం:

ఇంధన సంక్షోభం ప్రపంచాన్ని కుదిపేస్తున్న ఈ కాలంలో, భారతదేశం ఒక కీలక మార్గమధ్యంలో నిలిచింది. పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగిపోవడం, ఎల్పీజీ గ్యాస్ సామాన్యుడి అందుబాటుకు దూరమవడం, దిగుమతులపై అధిక ఆధారపడటం, ఇవన్నీ కలిసి దేశ ఆర్థిక వ్యవస్థపై మాత్రమే కాకుండా, ప్రతి కుటుంబంపై భారంగా మారుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ ఇంధనాలపై దృష్టి పెట్టడం ఒక ఎంపిక కాదు, అవసరం. ఈ నేపథ్యంలో బ్రెజిల్ దేశం ఎన్నో దశాబ్దాలుగా విజయవంతంగా అమలు చేస్తున్న ఇతనాల్ విధానం మనకు ఒక స్పష్టమైన మార్గదర్శకంగా కనిపిస్తోంది. బ్రెజిల్ కథ ఒక రోజు లో రాసినది కాదు. 1970లలో ఆయిల్ సంక్షోభం దేశ ఆర్థిక వ్యవస్థను కుదిపేసినప్పుడు, వారు తీసుకున్న నిర్ణయం , స్థానిక వనరులతో ఇంధన స్వావలంబన సాధించడం. "ప్రోఆల్కోల్" అనే కార్యక్రమం కేవలం ఒక ప్రభుత్వ పాలసీగా ప్రారంభమై, తర్వాత అది దేశవ్యాప్తంగా ఒక ఉద్యమంగా మారింది. చెక్కెరగడ పంటను ఆధారంగా తీసుకుని, పెద్ద ఎత్తున ఇతనాల్ ఉత్పత్తి చేయడం, దాన్ని వాహన ఇంధనంగా ఉపయోగించడం, ఇవన్నీ సమగ్ర ప్రణాళికతో అమలు చేశారు. ఫలితంగా, నేడు బ్రెజిల్‌లో ఫ్లెక్స్ ఫ్యూయల్ వాహనాలు సాధారణం అయ్యాయి. ప్రజలు పెట్రోల్, ఇతనాల్ మధ్య ఎంపిక చేసుకునే స్వేచ్ఛ పొందారు. ఈ విజయానికి మూలం ఒక ముఖ్యమైన సూత్రం , "స్థానిక వనరుల వినియోగం ద్వారా జాతీయ భద్రత". ఇది కేవలం ఇంధన రంగానికే కాదు, వ్యవసాయం, పరిశ్రమ, ఉపాధి రంగాలన్నింటికీ వర్తిస్తుంది. చెక్కెరగడ రైతులకు ఇది ఒక స్థిరమైన ఆదాయ వనరుగా మారింది. చక్కెర ధరలు పడిపోయినా, ఇతనాల్ మార్కెట్ ద్వారా వారికి రక్షణ లభించింది. గ్రామీణ ప్రాంతాల్లో డిస్టిలరీలు, బయోఫ్యూయల్ ప్లాంట్లు స్థాపించబడటం వల్ల ఉపాధి అవకాశాలు పెరిగాయి. ఈ విధంగా వ్యవసాయం, పరిశ్రమల మధ్య ఒక సహజ సమన్వయం ఏర్పడింది. ఇది చూస్తే ఒక ప్రశ్న మన ముందుకు వస్తుంది , భారతదేశం కూడా ఈ మార్గాన్ని అనుసరించగలదా? సమాధానం సూటిగా చెప్పాలంటే అవును, కానీ అదే విధంగా కాదు. భారతదేశ పరిస్థితులు బ్రెజిల్ కంటే భిన్నం. ఇక్కడ జనాభా ఎక్కువ, నీటి వనరులు అసమానంగా ఉన్నాయి, వ్యవసాయ భూమి పరిమితంగా ఉంది. అందువల్ల బ్రెజిల్ మోడల్‌ను కాపీ చేయడం కాదు, దాన్ని భారత పరిస్థితులకు అనుగుణంగా మార్చుకోవాలి. ఇప్పటికే భారత ప్రభుత్వం ఇతనాల్ మిశ్రమాన్ని పెంచే దిశగా అడుగులు వేస్తోంది. ఇు20 లక్ష్యం, అంటే పెట్రోల్‌లో 20% ఇతనాల్ కలపడం, ఒక ముఖ్యమైన ముందడుగు. ఇది పూర్తిస్థాయి పరిష్కారం కాకపోయినా, సరైన దిశలో ఒక ప్రారంభం. దీని వల్ల పెట్రోల్ దిగుమతులు తగ్గుతాయి, విదేశీ మారక నిల్వలపై ఒత్తిడి తగ్గుతుంది. రైతులకు కొత్త మార్కెట్ లభిస్తుంది. ముఖ్యంగా చెక్కెరగడ, మొక్కజొన్న, ఇతర బయోమాస్ పంటలకు డిమాండ్ పెరుగుతుంది. కానీ ఇక్కడే ఒక కీలక అంశం గుర్తుంచుకోవాలి, ఇతనాల్‌ను ఒక అద్భుత పరిష్కారంగా చూపించడం సరైంది కాదు. ఇది కూడా కొన్ని సవాళ్లతో కూడుకున్నది. ముఖ్యంగా ఆహార భద్రత, నీటి వినియోగం, పర్యావరణ ప్రభావం వంటి అంశాలు సీరియస్‌గా తీసుకోవాలి. చెక్కెరగడ పంటకు ఎక్కువ నీరు అవసరం. ఇప్పటికే నీటి కొరతతో బాధపడుతున్న రాష్ట్రాల్లో ఇది సమస్యగా మారే అవకాశం ఉంది. ఒకవైపు ఇంధన అవసరాలు తీర్చడానికి పంటలను మార్చుకుంటే, మరోవైపు ఆహార ఉత్పత్తిపై ప్రభావం పడే ప్రమాదం ఉంది. ఇది ఒక సున్నితమైన సమతుల్యత. కాబట్టి పంటల ఎంపిక, నీటి నిర్వహణ, భూవినియోగం, ఇవన్నీ శాస్త్రీయంగా ప్లాన్ చేయాలి. ఇతనాల్ వల్ల కాలుష్యం పూర్తిగా ఉండదనే భావన కూడా ఒక అపోహ. నిజానికి ఇతనాల్ కూడా కాలుష్యాన్ని కలిగిస్తుంది, కానీ పెట్రోల్, డీజిల్‌తో పోలిస్తే తక్కువగా ఉంటుంది. ఇది కాల్చినప్పుడు కార్బన్ డయాక్సైడ్ విడుదల అవుతుంది. కానీ ఇక్కడ ఒక ముఖ్యమైన తేడా ఉంది, ఈ కార్బన్ మొక్కల పెరుగుదలలో మళ్లీ ఉపయోగపడుతుంది. అందువల్ల ఇది "కార్బన్ న్యూట్రల్"కి దగ్గరగా ఉంటుంది. అదేవిధంగా కార్బన్ మోనోఆక్సైడ్, సూక్ష్మ కణాలు వంటి హానికర ఉద్గారాలు కూడా ఇతనాల్ వాడితే తగ్గుతాయి. ఇది గాలి కాలుష్యాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. అయితే కొన్ని సందర్భాల్లో నైట్రోజన్ ఆక్సైడ్స్, వోలటైల్ ఆర్గానిక్ కంపౌండ్స్ ఉద్గారం పెరగవచ్చు. ఇవి వాహన టెక్నాలజీ, ఇంజిన్ డిజైన్‌పై ఆధారపడి ఉంటాయి. కాబట్టి సాంకేతిక అభివృద్ధి ఇక్కడ కీలకం. ఇతనాల్ తయారీ ప్రక్రియ కూడా పర్యావరణంపై ప్రభావం చూపుతుంది. వ్యవసాయంలో ఎరువులు, పురుగుమందులు వాడటం వల్ల నేల, నీటి కాలుష్యం పెరుగుతుంది. డిస్టిలరీల నుంచి వచ్చే వ్యర్థాలు సరైన రీతిలో శుద్ధి చేయకపోతే, అవి కూడా సమస్యగా మారతాయి. కాబట్టి "తయారీ నుంచి వినియోగం వరకు" ప్రతి దశలో నియంత్రణ అవసరం. భద్రత పరంగా చూస్తే, ఇతనాల్ గ్యాస్ కంటే కొన్ని సందర్భాల్లో మెరుగ్గా ఉంటుంది. గ్యాస్ లీక్ అయితే పేలుడు ప్రమాదం ఎక్కువ. ముఖ్యంగా గృహ వంటగదుల్లో ఇది ప్రమాదకరం. ఇతనాల్ దహనశీలమైనదే అయినా, అది గ్యాస్ లాగా గాల్లో వ్యాపించదు. నీటిలో కలిసిపోతుంది. అందువల్ల ప్రమాదాన్ని నియంత్రించడం సులభం. కానీ దీన్ని కూడా పూర్తిగా సురక్షితం అని చెప్పలేం. నిల్వ, రవాణా, వినియోగం, అన్ని దశల్లో సరైన భద్రతా ప్రమాణాలు అవసరం. భారతదేశంలో గ్యాస్ కొరత ఒక వాస్తవ సమస్య. ధరల పెరుగుదల వల్ల చాలా కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా పూర్తిస్థాయి గ్యాస్ అందుబాటు లేదు. ఈ నేపథ్యంలో ఇతనాల్ ఒక ప్రత్యామ్నాయం కావచ్చు, కానీ అది గ్యాస్‌కు నేరుగా ప్రత్యామ్నాయం అవుతుందా? అనే ప్రశ్నకు సమాధానం కొంచెం క్లిష్టం. వాహన ఇంధనంగా ఇతనాల్ వినియోగం ఇప్పటికే సాధ్యమే. కానీ గృహ వంటలో గ్యాస్ స్థానంలో ఇతనాల్ ఉపయోగించడం కోసం కొత్త టెక్నాలజీలు, పరికరాలు అవసరం. కొన్ని దేశాల్లో ఇతనాల్ స్టవ్స్ ఉపయోగిస్తున్నారు, కానీ అవి పెద్ద ఎత్తున అమలు చేయడానికి ఇంకా మౌలిక వసతులు అవసరం. కాబట్టి ఇది ఒక దీర్ఘకాలిక లక్ష్యం. ఇక్కడ ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు చాలా కీలకం. మొదటిగా, స్పష్టమైన మరియు స్థిరమైన పాలసీ అవసరం. పెట్టుబడిదారులకు నమ్మకం కలిగించే విధంగా విధానాలు ఉండాలి. సబ్సిడీలు, పన్ను రాయితీలు, ప్రోత్సాహకాలు, ఇవన్నీ సమన్వయంతో అమలు చేయాలి. రైతులకు కనీస మద్దతు ధరలు, ఒప్పంద వ్యవసాయం వంటి విధానాలు తీసుకురావాలి.రెండో తరం (2+) ఇతనాల్ టెక్నాలజీపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఇది వ్యవసాయ వ్యర్థాలు, గడ్డి, పంట అవశేషాల నుంచి ఇతనాల్ తయారు చేయడాన్ని సూచిస్తుంది. దీని వల్ల ఆహార పంటలపై ఒత్తిడి తగ్గుతుంది. రైతులకు అదనపు ఆదాయం లభిస్తుంది. పర్యావరణానికి కూడా మేలు జరుగుతుంది. మౌలిక వసతుల అభివృద్ధి కూడా కీలకం. నిల్వ, రవాణా, పంపిణీ, ఇవన్నీ సమగ్రంగా అభివృద్ధి చేయాలి. లేకపోతే ఉత్పత్తి పెరిగినా, వినియోగం పెరగదు. ప్రజలకు అవగాహన కల్పించడం కూడా అవసరం. ఇతనాల్ ప్రయోజనాలు, భద్రత, వినియోగ విధానాలు, ఇవన్నీ స్పష్టంగా తెలియజేయాలి. ఇక్కడ ఒక ముఖ్యమైన విషయం గుర్తుంచుకోవాలి, ఇంధన సమస్యకు ఒకే ఒక పరిష్కారం ఉండదు. ఇతనాల్, సౌర శక్తి, గాలి శక్తి, విద్యుత్ వాహనాలు ,ఇవన్నీ కలిసి పనిచేయాలి. ఇది ఒక సమగ్ర వ్యూహం కావాలి. ఒకదానిపై మాత్రమే ఆధారపడటం ప్రమాదకరం. భారతదేశం వంటి పెద్ద దేశంలో మార్పు ఒక్కరోజులో రాదు. కానీ దిశ సరైనదైతే, మార్పు తప్పకుండా వస్తుంది. బ్రెజిల్ మోడల్ మనకు ఒక పాఠం చెబుతోంది, సంకల్పం ఉంటే, స్థానిక వనరులతోనే పెద్ద మార్పులు సాధ్యమే. కానీ అదే సమయంలో, ప్రతి దేశం తన ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగాలి. ఇతనాల్ ఒక అవకాశంగా ఉంది. అది పూర్తిస్థాయి పరిష్కారం కాకపోయినా, ఒక కీలక భాగం. గ్యాస్ కొరతను పూర్తిగా తొలగించకపోయినా, దాన్ని తగ్గించగలదు. రైతులకు ఆదాయం పెంచగలదు. పర్యావరణాన్ని రక్షించగలదు. దేశానికి ఇంధన భద్రతను అందించగలదు. ముగింపులో ఒక స్పష్టమైన సందేశం, భారతదేశం ఇంధన రంగంలో ఒక కొత్త దశలోకి ప్రవేశిస్తోంది. ఈ దశలో తీసుకునే నిర్ణయాలు, అమలు చేసే విధానాలు భవిష్యత్తును నిర్ణయిస్తాయి. బ్రెజిల్ చూపిన దారిని అర్థం చేసుకుని, భారత పరిస్థితులకు అనుగుణంగా మార్చుకుంటే, మనం కూడా ఇంధన స్వావలంబన వైపు అడుగులు వేయగలం. గ్యాస్‌పై ఆధారపడే దేశం నుంచి, ప్రత్యామ్నాయ ఇంధనాలను ఆహ్వానించే దేశంగా మారడం, ఇది కేవలం ఆర్థిక అవసరం కాదు, భవిష్యత్ తరాలకు మన బాధ్యత కూడా.

# చిన్న పిల్లల అనారోగ్య సమస్యలకు స్వర్ణ ప్రాషణ దివ్య ఔషధం...

**- ఆయుర్వేద వైద్య నిపుణులు డా.రావణవేణి ప్రభాకర్**



**కరీంనగర్ వెలుతురు మార్చి 29:** మానవ సేవయే మాధవసేవ అంటూ ఆయుర్వేద వైద్యులు డా.రావణవేణి ప్రభాకర్ చిన్న పిల్లల్లో వచ్చే అనారోగ్య సమస్యల పట్ల ఒక కొత్త ఒరవడిని సృష్టిస్తూ స్వర్ణ ప్రాషణ ఔషధంతో అద్భుత ఫలితాలు సాధిస్తున్నారు. స్థానిక కరీంనగర్ లోని భగత్ నగర్ యందు గల శ్రీ సంహిత ఆయుర్వేద వైద్యశాల యందు ప్రతి పుష్యమి నక్షత్రం రోజున కేవలం వంద రూపాయలకే ఈ ప్రత్యేక ఔషధాన్ని ఇస్తున్నారు. ప్రతి నెల దాదాపు వంద నుండి నూట ఇరవై వరకు పిల్లలు ఈ శిబిరానికి వస్తున్నారు. ఈ సందర్భంగా డా రావణవేణి ప్రభాకర్ మీడియా తో మాట్లాడుతూ... ఈ గొప్ప ఔషధం ఆయుర్వేద గ్రంథం అయిన కాశ్యప సంహిత యందు చెప్పబడిన విధంగా తయారు చేసి ఇస్తున్నానని. గత ఏడాదిన్నర కాలంగా పిల్లలకు స్వయంగా ఇస్తున్నానని , పిల్లలలో శారీరక ,మానసిక ఎదుగుదల స్పష్టంగా కనిపిస్తుందని చెప్పారు. ముఖ్యంగా పిల్లల్లో జ్ఞాపక శక్తి,మేధా శక్తి ,జీర్ణ శక్తి , వ్యాధినిరోధక శక్తి పెరిగిందని, మానసిక సమస్యలతో బాధపడుతున్న పిల్లల్లో సత్ఫలితాలు కనిపిస్తున్నాయని, ముఖ్యంగా మాటలు రాని పిల్లల్లో మాటలు వస్తున్నాయని చెప్పారు. ఈ ఔషధం ఇంకా ఎక్కువ మంది పిల్లలకు చేరాలని ఆశిస్తున్నట్లు చెప్పారు.తల్లిదండ్రులు వారి పిల్లల్లో ఏ డి హెచ్ డి , ఏ ఎస్ డి , ఏ యు టి ఐ ఎస్ ఎం లాంటి సమస్యలతో బాధపడుతున్న వాళ్లు స్వర్ణ ప్రాషణ ఔషధంతో కుదురుగా ఉంటున్నారని, మానసిక ఎదుగుదల మెరుగైందని చెప్పారు. తరచూ జలుబు,దగ్గు ,చర్మ సమస్యలతో సతమతమవుతున్న పిల్లలని చిన్న పిల్లల డాక్టర్ దగ్గరికి తీసుకెళ్లే అవసరం తగ్గిందని చెప్పారు.

# దొడ్డి కొమురయ్య ఉత్సవ కమిటీ సభ్యులుగా మరాటి మల్లేష్ కురుమ.



**మేడిపల్లి వెలుతురు,మార్చి 29:** తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి,వర్ధంతి కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా మరింత ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా కమిటీని ప్రకటించింది.ఈ కమిటీలో మేడ్చల్మల్కాజిగిరి జిల్లా బోడుప్పల్ సర్కిల్ దేవేందర్ నగర్ కాలనీకి చెందిన మరాటి మల్లేష్ కురుమను సభ్యునిగా నియమించింది.తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలో దొడ్డి కొమురయ్య కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే.ఆయన త్యాగస్ఫూర్తిని యువతకు పరిచయం చేయడం,పోరాట చరిత్రను ప్రజల్లో విస్తృతంగా చాటిచెప్పడం లక్ష్యంగా ఈ కమిటీ పనిచేయనుందని అధికారులు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో జయంతి,వర్ధంతి కార్యక్రమాలను సమన్వయంతో నిర్వహించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు.మరాటి మల్లేష్ కురుమను కమిటీ సభ్యునిగా ఎంపిక చేయడం పట్ల స్థానిక ప్రజాప్రతినిధులు,కురుమ సంఘం నాయకులు,సామాజిక వర్గాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.ఆయన సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజలకు దగ్గరగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కమిటీలో అవకాశం కల్పించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యలకు మరాటి మల్లేష్ కురుమ కృతజ్ఞతలు తెలిపారు.తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కమిటీ లక్ష్యాల సాధనలో నిరంతరం కృషి చేస్తానని ఆయన వెల్లడించారు.

# ఉప్పల్‌లో ఘనంగా టీడీపీ 44వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు







**కాప్రా మార్చి 29 వెలుతురు:** ఉప్పల్ నియోజకవర్గం డా. ఏఎస్ రావు నగర్ డివిజన్‌లో తెలుగు దేశం పార్టీ 44వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మల్కాజిగిరిమేడ్చల్ జిల్లా కన్వీనర్ కందికంటి అశోక్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాలకు నాయకత్వం వహించారు.జమ్మిగడ్డలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. బీజేఆర్ కాలనీలో జెండా ఎగరవేసి, సౌత్ కమలానగర్ మెయిన్ రోడ్డులో నూతన జెండాను ఆవిష్కరించారు. అలాగే సౌత్ కమలానగర్ రౌండ్ బిల్డింగ్ ఎదురుగా మరో జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గడ్డమీధి రాములు యాదవ్, తెలంగాణ టీడీపీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నీరుకొండ సతీష్ బాబు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ జనరల్ సెక్రటరీ శివానంద్, డివిజన్ మాజీ ఉపాధ్యక్షుడు మొవ్వ శ్రీనివాస కుమార్, మదమంచి బుచ్చయ్య చౌదరి, సీనియర్ నేతలు బింగి బిక్షపతి గౌడ్, కొమ్ము ఉపేందర్, గోబేరు రమేష్, పోట్ల సతీష్ కుమార్, ఉన్నం నవీన్ చౌదరి, వడ్లమూడి శ్రీనివాస్, బొప్పన శ్రీనివాస్, వెంకట్ నాయుడు, వెంకటేష్, హరికృష్ణ దుర్గేష్, మోహిత్, కేతన్, రవి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు ఎన్టీఆర్ ఆవిష్కరించిన సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్తామని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు.

# బిజెపి సిద్ధాంతాన్ని, భావజాలాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలి...

**- బిజెపి రాష్ట్ర నేతలు రంజిత్ మోహన్, పోరెడ్డి శ్రీధర్, రాణి రుద్రమ**







**కరీంనగర్ వెలుతురు మార్చి 29:** బిజెపి సిద్ధాంతాన్ని, భావజాలాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని బిజెపి రాష్ట్ర ప్రశిక్షణ కమిటీ సభ్యులు రంజిత్ మోహన్ రాష్ట్ర అధికార ప్రతినిధి పో రెడ్డి శ్రీధర్, రాణి రుద్రమ పిలుపునిచ్చారు. పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ లో భాగంగా వెస్ట్, కొత్తపల్లి జోన్ , కొత్తపల్లి రూరల్ బిజెపి శ్రేణుల రెండు రోజుల శిక్షణ శిబిరం కొత్తపల్లి లోని తేజస్ డిఫెన్స్ , జూనియర్ కళాశాలలో జరిగింది. ఈ శిక్షణ తరగతులకు ముఖ్య అతిథులుగా వక్తలుగా హాజరైన వారు మాట్లాడుతూ బలమైన బిజెపి సిద్ధాంతంతోనే నేడు పార్టీ తిరుగులేని శక్తిగా అవతరించిందన్నారు. పార్టీని బూతు స్థాయి నుండి మరింత బలోపేతం చేయడానికి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై , ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేయాలన్నారు. ఆదివారం శిక్షణ శిబిరం ముగిసిన అనంతరం పార్టీ శ్రేణులు ప్రధాని మోదీ 132 వ మన్ కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు , గుజ్జ శ్రీనివాస్,రాష్ట్ర నాయకులు కార్పొరేటర్ వాసాల రమేష్ , జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కర చారి కొత్తపల్లి జోన్ అధ్యక్షుడు ముత్తునూరి హరీష్ రావు, వెస్ట్ జోన్ అధ్యక్షుడు జాడి బాల్ రెడ్డి, కొత్తపల్లి రూరల్ మండలాధ్యక్షుడు కుంట తిరుపతి లతో పాటు బిజెపి కార్పోరేటర్లు, సర్పంచులు, ఉపసర్పంచ్లు, వార్డు సభ్యులు మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు , మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చెత్త సేకరణపై తప్పుడు వార్తలు...చైర్మన్ అశోక్ ఆగ్రహం

- **ఓ దినపత్రికలో వచ్చిన వార్తను ఖండించిన మున్సిపల్ ఏం. అశోక్ చైర్మన్...**
- **నిధులు లేకపోయినా స్వంత ఖర్చులతో చెత్త సేకరణ...**
- **అనైతిక వార్తలు రాస్తే కలెక్టర్, ఎస్పీకి ఫిర్యాదు చేస్తామని హెచ్చరిక....**





**జహీరాబాద్ వెలుతురు మార్చి 29:** సంగారెడ్డి జిల్లా కోహీర్ మున్సిపాలిటీపై ఓ దినపత్రికలో ప్రచురితమైన వార్త పూర్తిగా అవాస్తవమని మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్ తీవ్రంగా ఖండించారు. కోహీర్ మున్సిపాలిటీ ఇటీవలే కొత్తగా ఏర్పడిన విషయం అందరికీ తెలిసిన విషయమేనని, ఇప్పటివరకు నూతన మున్సిపాలిటీకి ఎటువంటి ప్రత్యేక నిధులు అందకపోయినా తమ సొంత నిధులను వెచ్చించి పట్టణంలోని ప్రతి వార్డులో చెత్త సేకరణ పనులు చేపడుతున్నామని తెలిపారు. గత పక్షం రోజులుగా మున్సిపల్ సిబ్బంది ప్రతి వార్డులో ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణ చేపడుతున్నారని, సేకరించిన చెత్తను డంపింగ్ యార్డ్‌కు తరలిస్తున్నామని చెప్పారు. అయితే చెత్తను డంపింగ్ చేసిన సమయంలో తీసిన ఫోటోలను చూపిస్తూ కక్షపూరితంగా వార్తలు ప్రచురించడం సరైన పద్ధతి కాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల్లో అపోహలు కలిగేలా అనైతికంగా వార్తలు రాయడం తగదని అన్నారు. ఇటువంటి వార్తలు ప్రచురించే ముందు సంబంధిత మున్సిపల్ అధికారులను లేదా చైర్మన్‌ను సంప్రదించాలని సూచించారు. లేకపోతే ఆ దినపత్రికపై జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తాను మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నిక కావడం కొందరికి జీర్ణించుకోలేక కక్షపూరితంగా తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. నిధులు లేకపోయినా కోహీర్ మున్సిపాలిటీని పరిశుభ్రత, పారిశుధ్య కార్యక్రమాల్లో నం.1గా నిలపాలని లక్ష్యంగా పనిచేస్తున్నామని, పట్టణాన్ని పూర్తిగా శుభ్రంగా ఉంచేందుకు మరింత కృషి చేస్తున్నామని చైర్మన్ అశోక్ తెలిపారు. ఇకముందు కూడా ప్రతి వార్డులో చెత్త సేకరణ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# జహీరాబాద్‌లో 18వ ఘనంగా పంచముఖి ఉత్సవాలు ప్రారంభం

- **గోడపత్రిక ఆవిష్కరించిన మఠాధిపతులు...**
- **ఏప్రిల్ 2న ఆంజనేయస్వామి జయంతి వేడుకలు...**
- **జగద్గురు ఆదిశంకరాచార్యుల విగ్రహ ప్రతిష్ఠ....**



**జహీరాబాద్ వెలుతురు మార్చి 29:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని పంచముఖి ఆంజనేయస్వామి దేవస్థానంలో 18వ వార్షిక పంచముఖి ఉత్సవాలను ఈ నెల 31 నుంచి ఏప్రిల్ 1, 2 తేదీల్లో వైభవంగా నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ, ట్రస్టు సభ్యులు తెలిపారు. ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో మఠాధిపతులు ఉత్సవాలకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఝరాసంగం మండలం బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వైరాగ్యశిఖామణి అవధూతగిరి మహారాజ్, డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్, నందినిగిరి మాత హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ట్రస్టు సభ్యులతో కలిసి పంచముఖి ఉత్సవాలకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. మార్చి 31 నుంచి ప్రారంభమయ్యే ఉత్సవాలలో పట్టణ భక్తులతో పాటు పరిసర ప్రాంతాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో ఆంజనేయస్వామి భక్తులు పాల్గొనే అవకాశముందని కమిటీ సభ్యులు తెలిపారు. ఏప్రిల్ 2న ఆంజనేయస్వామి జయంతిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు, ధార్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అదే విధంగా నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠ, నవగ్రహ దేవతల విగ్రహ ప్రతిష్ఠతో పాటు జగద్గురు ఆదిశంకరాచార్యులు విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు కూడా ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తుల రాకను దృష్టిలో ఉంచుకుని ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ గోపాల్ రెడ్డి, ప్రభాకర్ చారి, నర్సింహారెడ్డి, నరేందర్ చారి, సునీల్ కుమార్, నారాయణ రెడ్డి, క్రాంతి కిరణ్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి జరిగే కుల గణనలో బీసీలను కూడా లెక్కించాలి

- **కుక్కలకు, బర్రెలకు, పులులకు, మిగతా జంతువులకు లెక్కలు ఉంటాయి కానీ బీసీలకు ఉండవా ??**
- **బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు కనకాల శ్యామ్ కుర్మ**



**హైదరాబాద్ వెలుతురు మార్చి 29:** కొన్ని దశాబ్దాలుగా బీసీ సంఘాలు చేసిన పోరాటాల ఫలితంగా,కేంద్ర ప్రభుత్వం ఈసారీ జరిగే జాతీయ జనగణలో సమగ్ర కులగణన చేపడుతామని నిర్ణయించడం అభినందనీయమని బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు శ్యామ్ కుర్మ అన్నారు.మిర్యాలగూడ పట్టణంలో ఒక ప్రైవేట్ కార్యక్రమానికి హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రెండు దఫాలుగా జరుపుతున్న జనగణనలో మొదటి దపా జరిగే కుటుంబాల లెక్కింపులో ఎస్సీ,ఎస్టీ కుటుంబాలను లెక్కిస్తు,బీసీ కుటుంబాలను మాత్రం ఎందుకు లెక్కించడం లేదని శ్యామ్ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.బీసీ కుటుంబాలను కూడా లెక్కిస్తేనే భవిష్యత్తులో బీసీ సమగ్ర కులగణన డేటా సంపూర్ణంగా మొదటిసారిగా అధికారికంగా అందుబాటులోకి వస్తుందని ఆయన తెలిపారు. కుక్కలను బర్రెలను మిగతా జంతువులను లెక్కిస్తున్న ప్రభుత్వం బీసీలను ఎందుకు లెక్కించడం లేదన్నారు.ఏప్రిల్ ఒకటి, 2026 రోజున ప్రారంభమయ్యే కుటుంబాల లెక్కింపు కోసం జరిగే 33 కాలంలో తోపాటు 34వ కాలంగా ఓబీసీ కుటుంబాలను కూడా చేర్చాలని ఆయన కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు,మందుల విజయ్ కుమార్ కుర్మా,ఆదే యాదగిరి కుర్మా నల్ల రమేష్ నల్ల సాయి గణం శివ కుందే మహేష్ బర్ల సురేష్ కుందే సందీప్ కుందే శివకుమార్ నరేష్ శ్రీకాంత్ సాయి సంతోష్ నర్రి నరేష్ గణం సతీష్ గనం సాయి తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్లో ఉన్న ఫీజు బకాయిలన్నింటినీ విడుదల చేయాలి

**- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు మార్చి 29:** ఫీజు రీయంబర్స్మెంట్ రాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే పెండింగ్లో ఉన్న బకాయిలన్నింటిని విడుదల చేయాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఫీజులు సకాలంలో ఇవ్వక పోవడంతో రాష్ట్రంలో ఉన్న 22 లక్షల మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఫీజులు రాక ఇటు విద్యార్థులు అటు కాలేజీ యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే ఫీజుల బకాయిలను చెల్లించి పేద విద్యార్థుల ఉన్నత చదువులకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని కోరా. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి జేఏసీ చైర్మన్ బోల్లపెల్లి స్వామి సింగం లోకేష్ వెంకటేష్ యాదవ్ సతీష్ మహేష్ నరేష్ శ్రీనివాస్ శ్రీకాంత్ రాంబాబు ఆంజనేయులు మల్లేష్ భాస్కర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# ఏఎస్ రావు డాక్యుమెంటరీకి గద్దర్ అవార్డు కాప్రాలో ఘన సన్మాన సభ



**కాప్రా, మార్చి 29 వెలుతురు:** డాక్టర్ ఏఎస్ రావు ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని ఏఎస్ రావు నగర్ హౌసింగ్ సొసైటీ పర్సనల్ ఇన్‌చార్జ్ కే.ఈశ్వరయ్య, దాశరధి థియేటర్ అధ్యక్షుడు ఎస్.వినయ్ కుమార్ పిలుపునిచ్చారు. గద్దర్ అవార్డు అందుకున్న ఏఎస్ రావు డాక్యుమెంటరీ సందర్భంగా హోమీ జే బాబా కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన అభినందన సభలో వారు మాట్లాడారు.డాక్టర్ ఏఎస్ రావు జీవిత విశేషాలను ప్రపంచానికి పరిచయం చేయాలనే లక్ష్యంతో ఈ డాక్యుమెంటరీ రూపొందించబడిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గద్దర్ అవార్డు అందుకోవడం గర్వకారణమని అన్నారు. ఈసీఐఎల్ సంస్థ స్థాపన ద్వారా ఎలక్ట్రానిక్స్ రంగంలో దేశానికి విశేష సేవలు అందించిన మహానుభావుడిగా ఏఎస్ రావును కొనియాడారు. మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు మాట్లాడుతూ, ఈసీఐఎల్ ద్వారా వేలాది కుటుంబాలకు ఉపాధి లభించిందని గుర్తుచేశారు. సభలో డాక్యుమెంటరీ ప్రదర్శన అనంతరం చిత్ర యూనిట్ సభ్యులు, కళాకారులను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమానికి జి.యాదగిరిరావు అధ్యక్షత వహించగా, భూపతి వెంకటేశ్వర్లు, పి.బి చారి, వికె ప్రేమ్ చంద్, యు రఘురామచంద్ర, బి.డి.ఎల్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రెండో పరివాయంగా ఎన్నికైన టీఎన్‌జీఓఎస్ కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి సయిద్ ముజీబ్ హుసైని కి మేడ్చల్ జిల్లా నేతల శుభాకాంక్షలు

**మేడ్చల్ వెలుతురు మార్చి 29:**



తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ కేంద్ర సంఘం అధ్యక్షులు మరం జగదీశ్వర్ గారు మరియు ప్రధాన కార్యదర్శి సయ్యద్ ముజీబ్ హుస్సైని గారికి రెండో పరివాయంగా ఏకగ్రీవంగా అధ్యక్షుడు/కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ / తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సంఘం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షులు శ్రీ బి. రవి ప్రకాష్ గారు మరియు జిల్లా కార్యదర్శి శ్రీ బి. భరత్ కుమార్ గారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ, ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటామని, వారి సంక్షేమం, సేవా నిబద్ధత మరియు పరిపాలనా మెరుగుదలకు మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా తరఫున తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. అలాగే, నూతనంగా ఏర్పడిన కార్యవర్గం సమిష్టిగా పనిచేసి, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో చురుకుగా పాల్గొని, సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఉద్యోగుల సంక్షేమం, సేవా భద్రత, పదోన్నతులు, వేతనాలు మరియు ఇతర సమస్యల పరిష్కారంలో నూతన నాయకత్వంతో పాటు కార్యవర్గం సమర్థవంతంగా పనిచేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## యుద్ధానికి వ్యతిరేకంగా హైదరాబాద్‌లో భారీ ర్యాలీ, సభ

**- న్యూడెమోక్రసీ నాయకుల గళం..**

**హైదరాబాద్, వెలుతురు మార్చి 29:**




ప్రపంచ శాంతిని కాపాడాలని, ఇరాన్‌పై అమెరికాఇజ్రాయిల్ దాడులను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ నగరంలో యుద్ధ వ్యతిరేక ఉద్యమం ఉద్ధృతమైంది. ఆదివారం యుద్ధ వ్యతిరేక కమిటీ ఆధ్వర్యంలో చార్మినార్ నుంచి నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ప్రొఫెసర్ కోదండరాం అధ్యక్షతన జరిగిన ఈ ర్యాలీలో వివిధ రాజకీయ, ప్రజాసంఘాల నేతలు, కార్మికులు, విద్యార్థులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరిగిన సభలో ప్రముఖ సామాజిక శాస్త్రవేత్త అరగోపాల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సభలో కే నారాయణ, బివి రాఘవులు సహా వివిధ రాజకీయ పార్టీల నాయకులు, జమాతే ఇస్లాం ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, సిపిఐ(ఎంఎల్) న్యూ డెమొక్రసీ నాయకులు పాల్గొన్నారు. అలాగే కవులు, కళాకారులు, రచయితలు, మేధావులు, కార్మిక సంఘాలు, రైతుకూలీ సంఘాలు, విద్యార్థి, మహిళా, యువజన సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ప్రసంగకులు మాట్లాడుతూ, ఇరాన్‌పై జరుగుతున్న యుద్ధం ప్రపంచ శాంతికి ముప్పుగా మారిందన్నారు. యుద్ధం వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని, ఆర్థిక వ్యవస్థలు కుదేలవుతాయని, ప్రజల జీవితం అస్తవ్యస్తం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే యుద్ధాన్ని నిలిపివేసి శాంతి చర్చలకు దారి తీసే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూ డెమొక్రసీ కేంద్ర కమిటీ సభ్యుడు ఆర్.ఎల్. కృష్ణ, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి విజయ్, ప్రగతిల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మద్దెల సరళ, పిడిఎస్ యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి కె. గణేష్, రాష్ట్ర నాయకులు కందుకూరి వంశీ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజులను బిసి డి నుండి బీసీ ఏ లోకి మార్చాలి..

**- రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముదిరాజులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి**

**- ముదిరాజ్ నాయకురాలు కోట్ల పుష్పాలత ముదిరాజ్ డిమాండ్**

**హైదరాబాద్ వెలుతురు మార్చి 29:**



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ముదిరాజులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ముదిరాజులను బీసీ డీ నుండి బీసీఏలోకి మార్చాలని ముదిరాజ్ నాయకురాలు కోట్ల పుష్పాలత ముదిరాజ్ డిమాండ్ చేశారు. మేరకు ఆదివారం రోజున ప్రకటన విడుదల చేశారు. ముదిరాజులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని ఇప్పటివరకు కూడా ఇంప్లిమెంట్ చేయకపోవడం దారుణమన్నారు. ముదిరాజుల వెనుకబాటు తనానికి కారణమైనటువంటి బీసీ ( డీ ) నుండి బీసీ( ఏ ) లోకి ఇంప్లిమెంట్ చేయాలని కోరుతూ కొడంగల్ నుండి అసెంబ్లీ అమరవీరుల స్తూపం వరకు పాదయాత్ర ఏప్రిల్ 14న చేపట్టబోతున్నట్టు ఆమె ఈ సందర్భంగా తెలిపారు. కుల బాంధవులందరూ బీసీ ( ఏ ) ఇంప్లిమెంట్ పై జరుగుతున్న అలసత్వం, మత్స్య సంపద పై జరుగుతున్న దోపిడిని, చెరువులపై జరుగుతున్న దౌర్జన్యాలు, సభ్యత్వాలను రాకుండా, మత్స్యకారులు చనిపోయిన ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న, బీమా పథకం రాకుండా అడ్డుకుంటూ ముదిరాజులకు రావలసిన డైరెక్టర్ పోస్టులు కానీ, నామినేటెడ్ చైర్మన్లు గాని ఎమ్మెల్సీలు గాని ఇలా ప్రతి రంగాలలో కూడా వెనకబాటు తనానికి గురవుతున్న జాతికి జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించాల్సిన అవసరం ఉందన్నారు. పై సమస్యలన్నింటినీ దృష్టిలో ఉంచుకొని స్త్రీలు, పురుషులు, ప్రతి ఒక్క ముదిరాజ్ బిడ్డలందరూ కూడా మన ఐక్యత చాటుతూ జాతికి జరుగుతున్నటువంటి అన్యాయాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుక వెళ్లడానికి సంఘటిత శక్తిగా మారాలన్నారు. ముదిరాజ్ జాతిని కాపాడుకుందాం న్యాయపోరాటంతో మన హక్కులను సాధించుకుందాం అని ఆమె ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## హిమాయత్ నగర్ డివిజన్లో నిరక్షరాసులైన మహిళల కోసం ఉల్లాస ప్రోగ్రాం

**హైదరాబాద్ వెలుతురు మార్చి 29:**



నిరక్షరాస్యులైన మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దడానికి, ప్రైమరీ ఎడ్యుకేషన్ అందించడం కోసం ప్రభుత్వం ప్రకటిష్టాత్మ కంగా ఉల్లాస అనే కార్యక్రమాన్ని అమలు చేస్తుందని హిమాయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ తెలిపారు. నిరక్షరాస్యులైన మహిళలు రాణించాలనే విద్యలో రాణించడానికి చేపట్టిన ఈ ప్రోగ్రాం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. ఆదివారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ ప్రోగ్రాం ను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ శ్రీనివాసులు, సి ఓ సురేందర్, ఆర్ పి కల పాల్గొన్నారు.

## ఆరుట్ల గ్రామంలో పలు వార్డులో పర్యటించిన గ్రామసర్పంచ్ పాలక మండలి సభ్యులు

**- నీటిని బాధ్యతగా వాడుకుందాం గ్రామంలో వున్నా బోర్లు, బావులు వాడుకలోకి తెస్తాం**

**- ఆరుట్ల గ్రామసర్పంచ్ మానిపాటి శోభాకుమార్, ఉపసర్పంచ్ నూకం రాజు ముదిరాజ్**

**మంచాల వెలుతురు మార్చి 29:**



మంచాల మండలం ఆరుట్ల గ్రామంలోపలు వార్డులో పర్యటించిప్రజల సమస్యలు తెలుసుకున్న గ్రామసర్పంచ్ పాలకమండలి సభ్యులు ఈసందర్బంగా సర్పంచ్ మానిపాటి శోభాకుమార్ ఉపస ర్పంచ్ నూకంరాజు ముదిరాజ్ మాట్లాడుతూమిషన్ భగీరత నీటితో పాటు గ్రామంలో వున్నా40 బావులు బోర్లను గుర్తిచిన గ్రామపాలకమండలి వాటినితక్షణమే వాడుకలోనికి తెచ్చేవిదంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నాము అనిఅన్నారుగ్రామంలోని ప్రజలందరి సహకారంతో త్రాగునీటి స మస్య లేకుండా ప్రయత్నం చేస్తున్నమనిఅన్నారువేసవి అవసరాల దృశ్య ప్రజలకు కూడా నీళ్లను బాధ్యతగా వాడుకోవాలని అన్నారు ఈరోజు గ్రామంలో వున్నాచేదుడు బావులను బోర్ లను గు ర్తించి వాటికీ మోటర్ లు షాటర్ లు భీగిస్తున్నామని అన్నారుఈకార్యక్రమంలో బి అర్ ఎస్ పార్టీ ఆరుట్లగ్రామ అధ్యక్షులు వార్డుసభ్యుడు పున్నం రాము ఇబ్రహీంపట్నంమార్కెట్ కమిటీమాజీ డైరె క్టర్ యండి జానీపాష వార్డు సభ్యులు మాడ్గులబాలమణి కృష్ణగౌడ్ మొర్రిపద్మ ఐలయ్య రావుల జంగయ్య లాలగారి మన్నెమ్మ మంకు మమతా వినోద్ కుమార్ గ్రామస్తులు రఘుపతి చిందం జంగయ్య లాలగారి జంగయ్య పాండు గ్రామంలోని ఆయావార్డులోని ప్రజలుతదితరులు పాల్గొ న్నారు

## ఆరోగ్య భద్రతనిస్తూ మెరుగైన వైద్యాన్ని అందించేది ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్‌ఓసీ.



**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) మార్చి 29:**

అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఎదురుచూస్తున్న ఇద్దరూ లబ్ధిదారులకు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు చేయించిన ఎల్ఓసీ పత్రాలను ఈరోజు చింతల్ లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన లబ్దిదారులకు అందజేశారు. ఎల్వోసీ పత్రాల అందజేతలో భాగంగా 131 - కుత్బుల్లాపూర్ డివిజన్ లబ్ధిదారుడు గుద్దిటి రామాంజనేయులు తండ్రి జి. శ్రీరాములు కు 75,000/- (డెబ్బై ఐదు వేల రూపాయలు) మంజూరు కాగా మరొక లబ్ధిదారుడు 127 - రంగారెడ్డి నగర్ డివిజన్ కు చెందిన రాజబోయిన చంద్రయ్య తండ్రి ఆర్. రామయ్య కు 2.00 లక్షలు (రెండు లక్షల రూపాయలు) మంజూరైన ఎల్వోసీ పత్రాలను ఆయా డివిజన్లకు చెందిన నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీమివాస్, ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సుధాకర్, కిషోర్ చారి, శ్రీనాధ్, నార్లకంటి బాలయ్య, ఎర్వ సాయి కిరణ్ (బంటి), అర్షద్, ఎండీ. నసీరుద్దీన్, ఆంజనేయులు, రమణా రెడ్డి, కొత్త నర్సింహా రెడ్డి, జయం చారి, కళ్లెం శ్రీనివాస్, అల్లావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన పట్టు వస్త్రలంకరణ మహోత్సవం కార్యక్రమనికి హాజరైన మారగోని అంజయ్య, నరసింహ గౌడ్



**ఎల్ బి నగర్ వెలుతురు మార్చి 29:**

ఎల్ బి నగర్ నియోజకవర్గం నాగోల్ డివిజన్ వాస్తవ్యులు ఆత్మీయ మిత్రుడు, అడ్వకేట్ ఆవుల తిరుపతి గౌడ్ -రాణి " గార్ల కుమారుడు చార్విక్ గౌడ్ -కూతురి లార్మిక నూతన పట్టు వస్త్రలంకరణ మహోత్సవం కార్యక్రమంనికి యాదయ్య గౌడ్, మారగోని అంజయ్య, సురిగి నరసింహ గౌడ్ గార్ల తో కలసి చిన్నారులను ఆశీర్వదిశీచిన "బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, డాక్టర్ వీరమళ్ళ రామ్ నర్సింహా గౌడ్

## సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ గారి వర్ధంతి సభ పోస్టర్ ను ఆవిష్కరించిన మారగోని అంజయ్య గౌడ్, సూరిగి నరసింహ గౌడ్




**ఎల్ బి నగర్ వెలుతురు మార్చి 29:**

సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ గారి వర్ధంతి సభ పోస్టర్ ను ఆవిష్కరించిన మారగోని అంజయ్య గౌడ్, సూరిగి నరసింహ గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ గారి వర్ధంతి సభ మైసూర్ కర్ణాటక రాష్ట్రంలో దొడ్డ గడియార పక్కన టౌన్ హాల్లో 316వ వర్ధంతి కార్యక్రమం జరుగుతుంది ఈ కార్యక్రమానికి రావలసిందిగా బోయపల్లి లింగస్వామి గౌడ్ ఆహ్వానించడం జరిగింది మారగోని అంజయ్య గౌడ్,, మునుగోడు కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు సూరిగి నరసింహ గౌడ్, బక్కయాదయ్య గౌడ్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ రామ్ నరసింహ గౌడ్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ని కలిసి గ్రామంలోని వివిధ సమస్యలు వివరించిన ఎల్లమ్మతండా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మంచాల వెలుతురు మార్చి 29:**



మంచాల మండలంనగరంలోని తననివాసంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేమల్ రంగారెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి ఎల్లమ్మతండాగ్రామ సమస్యలు వివరించిన ఎల్లమ్మతండా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాడివంపు ప్రాజెక్ట్ ఇందిరమ్మ ఇళ్లు పింఛన్లు మరియు ఇతర గ్రామ అభివృద్ధి పనుల గురించి చర్చించడం జరిగింది దీనికి వెంటనే స్పందించారు ప్రియతమ ఎమ్మె ల్యేమల్ రెడ్డిరంగారెడ్డి ఎల్లమతండా గ్రామఅభివృద్ధి సీసీ రోడ్ల నిర్మాణానికి 35లక్షలు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యేగారికి ప్రత్యేకధన్యవాదాలు తెలిపారుఈకార్యక్రమంలో మంచాల మండ లం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు గుండెమోనిమల్లేష్ ముదిరాజ్ మాజీ సర్పంచ్ సపవట్ శ్రీధర్ నాయక్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపఅధ్యక్షుడు అమర్ నాథ్.వార్డుసభ్యులు నరి నాయక్ బాలు నాయక్ టి టి ఏ టీఎస్ రాష్ట్రఅధ్యక్షుడు హరి కిషన్ నాయక్ గ్రామపెద్దలు వసూరం హీరాలాల్ సీతారాంనాయక్ తదితరులుపాల్గొన్నారు

## హయత్ నగర్ నారాయణ స్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**- హయత్ నగర్, నారాయణ స్కూల్ ఇ-ఛాంప్స్ విభాగం**

**- ఘనమైన పట్టభద్రుల దినోత్సవ వేడుకలు.**

**- జ్ఞానాన్వేషణలో మరో అడుగు.**

**- భవిష్యత్తుకు శుభాకాంక్షలు.**

**హయత్‌నగర్ వెలుతురు మార్చి 29:**




హయత్‌నగర్‌లోని నారాయణ పాఠశాలలో విద్యార్థుల విద్యా విజయాలు, ప్రగతిని స్మరించుకుంటూ 5వ తరగతి (+తీుఙఎబుఞఅశీఅ ఋఎ) పట్టభద్రుల దినోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. పట్టభద్రుల దినోత్సవం అనేది విద్యార్థుల కృషిని, పట్టుదలను గుర్తించే ఒక అద్భుతమైన వేడుక. ఈ వేడుకలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికతో అలరించారు. ఈ వేడుకలో విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాల్గొని, యాజమాన్యానికి తమ ఆనందాన్ని, కృతజ్ఞతను తెలియజేశారు. నారాయణ విద్యాసంస్థల జీఎం గోపాల్ రెడ్డి గారు, జి. ఎం. రవీంద్రబాబు గారు, RÊD మహేశ్వరి గారు, కో ఆర్డినేటర్ దివ్య గారు, ప్రిన్సిపాల్స్ లావణ్యరెడ్డి, మానస, వైస్ ప్రిన్సిపాల్ కవిత, మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ ప్రసంగంలో, నారాయణ యాజమాన్యం తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలుపుతూ, జీవితంలో ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభించే విద్యార్థులకు ఇది భవిష్యత్ లక్ష్యాలకు స్ఫూర్తినివ్వాలని, అలాగే వారిలో ఆత్మవిశ్వాసాన్ని మరియు ప్రేరణను కలిగించాలని పేర్కొంటూ తమ ప్రసంగాన్ని ముగించారు.

## మంచాలలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (సెర్ప్) రంగారెడ్డి జిల్లా ఉల్లాస్ నవభారత్ సాక్షరత కార్యక్రమం

**- పాల్గొన్న మంచాల గ్రామ సర్పంచ్ ఏర్పుల మానస వినయ్**



**మంచాల వెలుతురు మార్చి 29:**

మంచాల మండలం కేంద్రంలో ఈగ్రామపంచాయతీ లోని సంఘంసభ్యురాలు అందరికీవారికి పరీక్ష పెట్టడం జరిగింది ఈకార్యక్రమంలో సంఘంసభ్యులు పరీక్షలు వ్రాసారు ఈ పరీక్ష కేంద్రానికి ముఖ్య అతిధులుగా గ్రామసర్పంచ్ ఏర్పుల మానస వినయ్ ఎంఈఓ రాందాస్ ఏపీఎం శేఖర్ గౌ డ్ సీసీ లు కృష్ణా చంద్రిక వీవోఏలు సంఘం సభ్యులు పాలోనడం జరిగింది

## ఆదిభట్ల డివిజన్ లో మాజీ మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో శ్యామ్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు

**ఆదిభట్ల వెలుతురు మార్చి 29:**



ఇబ్రహింపట్నం నియోజకవర్గం ఆదిబట్లసర్కిల్‌లోని ఆదిబట్ల డివిజన్‌లో మున్సిపాలిటీ మాజీ చై ర్మన్ మర్రి నిరంజన్ రెడ్డిఆధ్వర్యంలోశ్యామ్ హాస్పిటల్ వారి సౌజన్యంతో మెగాహెల్త్ క్యాంప్ విజ యవంతంగా నిర్వహించడం జరిగింది ఈ హెల్త్ క్యాంప్‌ను ఆదిబట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మర్రినిరంజన్ రెడ్డి ప్రారంభించారు ఈక్యాంప్‌లో ప్రముఖ జనరల్ ఫిజిషియన్ డయా బెటాలజిస్ట్ మరియు క్లినికల్ కార్డి యాలజిస్ట్ డాక్టర్ శ్యామ్ తమ వై ద్య బృందంతో పాల్గొన్నారు అలాగే డా క్టర్ రంగరాజ్ డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ రాఘవేంద్రవంటి ఆర్థోపెడిక్స్ మరియు కార్డియాలజీలో ని ష్ణాతు లైన వైద్యులుసేవలు అందించారుఅదేవిధంగా ఈసీజీ 2డిఎకో టెక్నీషియన్లు.మరియు వి విధరకాల బ్లడ్ టెస్టులు నిర్వహించిన వైద్య సిబ్బంది పాల్గొని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించారు ఈరోజు నిర్వహించిన మెగాహెల్త్ క్యాంప్‌లో సుమారు 240 మంది ఆదిబట్ల గ్రామ స్తులు వివిధ వైద్య పరీక్షలు చేయించుకుని, డాక్టర్ల సూచనల మేరకు వారికి శ్యామ్ హాస్పిటల్ వారు ఉచితంగా మందులుపంపిణీ చేయడం జరిగింది.ఈసందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి మా ట్లాడుతూముప్పైఐదు సంవత్సరాలు పైబడిన ప్రతిఒక్కరూ ప్రతి ఆరు నెలలకు ఒకసారి పూర్తి వైద్య పరీక్షలు చేయించుకోవాలని తమ బీపీషుగర్ తది తర పరీక్షలను నిర్లక్ష్యం చేయకుండా చేసుకోవాలని సూచించారు అ దేవిధంగా ప్రతి ఒక్కరూ నిత్యవ్యా యామాన్ని అలవాటు చేసు కోవాలని సూచించారుఅలాగే మర్రి నిరంజన్ రెడ్డిశ్యామ్ హాస్పిటల్ డాక్టర్ల బృందం వైద్యులు టె క్నీషియన్లు మరియు నర్సులకు ప్రత్యేక అభినందనలు తెలిపారుఈకార్యక్రమంలో ఇబ్రహీంప ట్నంమాజీ జెడ్పిటిసి భూపతిగల్ల మహిపాల్ ఆదిభట్లమున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కోరె కల మ్మకౌన్సిలర్ లావణ్య పాండు రంగారెడ్డి పిఏ పిఎస్ చైర్మన్ జమ్మ శ్రీశైలం మాజీ వార్డ్ సభ్యులు గ్రామ పెద్దలుయువజన సంఘాలనాయ కులుమున్సిపాలిటీ సిబ్బంది హాస్పిటల్ సిబ్బంది డాక్ట ర్లు తదితరులు పాల్గొన్నారు



# రైతుల కోసం నిరంతరం శ్రమించిన ఎల్లయ్య సేవలు వెలకట్టలేనివి ..

**- యాదగిరిగుట్ట పిఎసిఎస్ మాజీ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి**



**యాదగిరిగుట్ట , మార్చి 29 ( వెలుతురు )**

యాదగిరిగుట్ట పిఎసిఎస్ లో క్లర్కుగా 35 సంవత్సరాల పాటు రైతుల కోసం సుదీర్ఘంగా సేవలందించిన ముదిగొండ ఎల్లయ్య సేవలు వెలకట్టలేనివని పిఎసిఎస్ మాజీ చైర్మన్ ఇమ్మడి రామ్ రెడ్డి అన్నారు. ఆదివారం పిఎసిఎస్ క్లర్కు ముదిగొండ ఎల్లయ్య పదవి విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ చైర్మన్ ఇమ్మడి రామిరెడ్డి మాట్లాడుతూ 35 సంవత్సరాల పాటు సేవలందించిన ముదిగొండ ఎల్లయ్యకు ఈ ప్రాంతంలో విస్తృతమైన పరిచయాలు ఉన్నాయని , ఆయనకు తెలియని రైతు అంటూ ఎవరు లేరు అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని అన్నారు. పదవీ విరమణ తర్వాత ఆయన రైతుల సేవలో, సామాజిక సేవా కార్యక్రమాలలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎల్లయ్యను పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు , అధికారులు, సిబ్బంది పూలమాలలు , శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ లో క్లర్క్ గా పనిచేసి పదవి విరమణ పొందిన ముదిగొండ ఎల్లయ్య మాట్లాడుతూ తనను ఇంతకాలం ఆదరించిన ప్రజాప్రతినిధులు , అధికారులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుపేట సర్పంచ్ కొడే మహేందర్ , నాయకులు మాటూరి బాలయ్య గౌడ్, కాల్నే ఐలయ్య, భైరగాని పుల్లయ్య, బత్తిని రామకృష్ణ , ఆంజనేయులు , రమేష్ నాయక్ , బాబు , మేకల రాజు తదితరులు పాల్గొన్నారు.

# గుట్టలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**యాదగిరిగుట్ట , మార్చి 29 ( వెలుతురు )**

తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో పట్టణ , మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ఆ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఆలేరు నియోజకవర్గం ఇన్చార్జి రేగు బాల నర్సయ్య ముఖ్య అతిథిగా పాల్గొని టిడిపి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవం పేరిట తెలుగుదేశం పార్టీని స్థాపించి అనతి కాలంలోనే అధికారంలోకి వచ్చి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చరిత్ర సృష్టించినటువంటి పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చి నేటికీ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. నారా చంద్రబాబు నాయుడు తెలుగు ప్రజల అభివృద్ధి కోసం తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోసం నిరంతరము శ్రమించే గొప్ప నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు మచ్చ నరసింహ గౌడ్, పట్టణ శాఖ అధ్యక్షుడు చిత్తర్ల శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ముకర్ల శ్రీశైలం యాదవ్ , నాయకులు శివరాత్రి కిష్టయ్య, దుర్గపతి కృష్ణ గౌడ్ , సీసా రాజకుమార్ గౌడ్, శివరాత్రి యాదగిరి, నాగరాజు, రాళ్ల బండి రాజు చారి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ పీసీసీ కార్యదర్శి గోదాసు పృథ్వీరాజ్ జన్మదిన వేడుకలు



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 29:**

పట్టణంలో మాజీ పిసిసి కార్యదర్శి గోదాసు పృథ్వీరాజ్ యొక్క జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ రామన్నపేట పట్టణ అధ్యక్షులు ఎండీ జమిరుద్దీన్ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి కేకు కట్ చేయించడం జరిగింది. ఇందులో భాగంగా రామన్నపేట ఉపసర్పంచ్ మోటే రమేష్, మాజీ డీసీసీబీ డైరెక్టర్ జెల్ల వెంకటేశం, గౌరవ వార్డు సభ్యులు అబ్దుల్ వాహిద్ మహమ్మద్ (అంజాద్), కొమ్ము శేఖర్, బండ లింగస్వామి, సుదర్శన్, సీనియర్ నాయకులు ఎండీ అక్రమ్, కోట సుధాకర్, ఎండీ కరీం, ఇనాయతుల్లా బేగ్, ఎండీ నిజముద్దీన్, లావణం సాయి కుమార్, మని, ప్రవీణ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# తెలుగుదేశం పార్టీ 44 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 29:**



తెలుగుదేశం పార్టీ 44 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా రామన్నపేట మండల తెలుగుదేశం పార్టీ శాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి రాపోలు నరసింహా మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం కల్పించాలనే మహోన్నత లక్ష్యంతో స్వర్గీయ నందమూరి తారక రామారావు ఒక శుభ ముహూర్తంలో స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని పేర్కొన్నారు.రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన ఈ పార్టీపై ప్రజల్లో అపారమైన గౌరవం నెలకొని ఉందని, ఎంతో మంది నాయకులు ఈ పార్టీ ద్వారా ఎదిగారని అన్నారు.కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దే రాజకీయ విశ్వవిద్యాలయం తెలుగుదేశం పార్టీనే అని అన్నారు. ప్రపంచ స్థాయి విజనరీ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోపనిచేయడం గర్వకారణమని తెలిపారు. భవిష్యత్తులో తెలంగాణలో కూడా తెలుగుదేశం పార్టీకి తిరిగి పూర్వ వైభవం వస్తుందని విశ్వాసం వ్యక్తం చేస్తూ, ఆ దిశగా పార్టీ కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి మరింత బలోపేతం చేయడం ద్వారా స్వర్ణయుగాన్ని తిరిగి తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ యొక్క కార్యక్రమంలో రామన్నపేట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మీర్జా ఫజల్ బేగ్ తెలుగుదేశం పార్టీ టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నకిరేకంటి గణేష్, మండల ఉపాధ్యక్షులు బత్తుల సత్యం, నాయకులు గాదజానీ, గంజి వీరయ్య, కొంపెల్లి వీరేశం, నరసింహ, మోటే రాజు, గొప్పల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**- బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్.**



**మోత్కూరు, మార్చి 29 (వెలుతురు న్యూస్ ):** ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదారి కిషోర్ కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని దాచారం గ్రామానికి చెందిన, బారాస మండల నాయకుడు అండెం రాజిరెడ్డి,ఏర్పాటుచేసిన హరిహర వే బ్రిడ్జ్ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లు చిప్పలపల్లి మహేందర్ నాథ్, కొణతం యాకూబ్ రెడ్డి, బారాస మండల అధ్యక్షులు పోన్నెబోయిన రమేష్ , రైతుబంధు మాజీ అధ్యక్షులు కొండ సోంమల్లు, రాష్ట్ర, జిల్లా నాయకులు నేవూరి ధర్మేందర్ రెడ్డి, మర్రి అనిల్ కుమార్ మాజీ ఎంపిటిసి పానుగుల్ల విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# దాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**- నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి**

**- సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు**



**మోత్కూర్, మార్చి 29,(వెలుతురు న్యూస్):** రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు సహకార సంఘాలు, ఐకేపీ కేంద్రాల ఆధ్వర్యంలో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. ఆదివారం రోజున ఆయన మోత్కూర్ లో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ.....రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన వరి పంట చేతికివచ్చి, వరికోతలు ప్రారంభమైనప్పటికి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంలో కాలయాపన చేస్తుండటంతో, ప్రైవేటు వ్యాపారులు వే బ్రిడ్జిలను ఏర్పాటు చేసుకొని కారుచౌకగా దాన్యాన్ని కొనుగోలు చేసెందుకు సిద్ధంగా ఉన్నారని, రైతులు వారి చేతిలో దోపిడీకి గురికాకుండా ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేసి, రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. దీనికి తోడు నకిలీ విత్తనాల కారణంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని కోరారు. నకిలీ విత్తనాలు విక్రయించే కంపెనీలు, డీలర్లపై పీడీయాక్ట్ నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతులకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం అందించాలని కోరారు.

# మోత్కూర్ గాంధీనగర్‌లో పేరుకుపోయిన చెత్త కుప్పలను తొలగించిన కౌన్సిలర్

**మోత్కూర్, మార్చి 29, (వెలుతురు న్యూస్ ):**



మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు గాంధీనగర్‌లో చాలా కాలంగా పెద్దఎత్తున పేరుకుపోయిన చెత్త కుప్పలు, అలాగే కంప చెట్లు స్థానికులకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తున్నాయి. ఈ సమస్యను స్థానిక ప్రజలు కౌన్సిలర్ శ్రీ మెంట రమణ నగేష్ గారి దృష్టికి తీసుకెళ్లగా,వారు వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టారు. కౌన్సిలర్ గారు స్వయంగా ఘటనాస్థలానికి చేరుకుని, స్థానికంగా డోజర్ పిలిపించి తన పర్యవేక్షణలోనే పేరుకుపోయిన చెత్త కుప్పలు మరియు కంప చెట్లను పూర్తిగా తొలగించేలా చర్యలు తీసుకున్నారు. పనులు వేగంగా, సమర్థవంతంగా పూర్తి అయ్యేలా దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ కిరణ్ గారు కూడా పాల్గొని పనుల నిర్వహణను సమన్వయం చేశారు. ఈ చర్యలతో గాంధీనగర్ కాలనీలో పరిశుభ్రత నెలకొని, దుర్వాసన మరియు దోమల సమస్యలు గణనీయంగా తగ్గి స్థానిక ప్రజలకు ఇకనుంచి ఉపశమనం లభిస్తుందని తెలిపారు. దీంతోపాటు సాయి నగర్ కాలనీలో నడవడానికి ఇబ్బంది కలిగిస్తున్న చెట్లు, మొక్కలు విస్తరించడంతో, అక్కడ కూడా డోజర్ సహాయంతో దారిని శుభ్రం చేయించడం జరిగింది. దీంతో సాయి నగర్ కాలనీవాసులకు సౌకర్యవంతమైన మార్గం అందుబాటులోకి వచ్చింది. ఈ కార్యక్రమంలో మేడి మహేష్, మహమ్మద్ మోయిజ్, మెంట నరసింహ తదితరులు పాల్గొని సహకారం అందించారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించడంలో చురుకుదనాన్ని ప్రదర్శించిన కౌన్సిలర్ శ్రీ మెంట రమణ నగేష్ గారిపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ, తమ కృతజ్ఞతలు తెలిపారు.

# ముఖ్యంత్రి సహాయ నిధి 31 వేల రూపాయల చెక్కు అందచేత

**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 29:**



గ్రామం లక్ష్మాపురం గుండాల దాసు గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో సీఎంఆర్ఎఫ్ కి అప్లై చేసుకోగా శాసనసభ్యులు వేముల వీరేశం అన్న సహకారంతో మంజూరు అయిన 31 వేల చెక్కు మన గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బత్తుల కృష్ణ గౌడ్, నవీన్ కుమార్ అందచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ,నీల నరసింహం, బత్తిని వెంకటేశం, పెద్దోళ్ల మల్లేశం, యాదయ్య, లచ్చయ్య, బత్తుల మల్లేష్, దాసరి మల్లేష్, నిరంజన్, పెద్దలు రామకృష్ణ నరేష్ పాల్గొన్నారు.

# వ్యాపారులు కమర్షియల్ సిలిండర్లనే ఉపయోగించాలి

**మోత్కూరు, మార్చి 29 (వెలుతురు న్యూస్ ):** మోత్కూరు మున్సిపల్ , మండల పరిధిలోని హోటల్స్, డాబాలు, బార్లు, చికెన్ సెంటర్లు (అన్ని వ్యాపార వర్గాలు) నడిపించే వ్యాపారులు కమర్షియల్ సిలిండర్లను వాడకుండా డొమెస్టిక్ సిలిండర్లను వాడుతున్నారని భారత్ గ్యాస్ సివిల్ సప్లై గోదాం ఇంచార్జి ఐ. ౧. చిప్పలపల్లి యాదగిరి అన్నారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ నిరుపేద ఒంటరి మహిళలు, వృద్ధుల పేరిట ఉన్న గ్యాస్ బుక్కులు తీసుకొని డొమెస్టిక్ సిలిండర్లను వ్యాపారం చేస్తున్నట్లుగా ఇటీవల ఎన్ ఫోర్స్ మెంట్ దాడుల ద్వారా తెలిసిందన్నారు. కమర్షియల్ సిలిండర్ల కొరకు ఇంతకు ముందే భారత్ గ్యాస్ అకౌంట్ ఉన్నవారు ప్రత్యేకమైన యాప్ ద్వారా బుక్ చేసుకోవాలని తెలిపారు.డొమెస్టిక్ సిలిండర్ల కొరకు బుక్ చేస్తున్న ప్రతి ఒక్కరికి వారి ఇంటి వద్దకే వారం రోజుల్లో సిలిండర్లను డెలివరీ చేయడం జరుగుతుందని చెప్పారు. మోత్కూరు గ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఏలాంటి గ్యాస్ కొరత లేదని అపోహాలు, వదంతులకు లోను కావద్దని వినియోదారులను కోరారు.

# మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కు భద్రాచలం శ్రీ సీతారాముల కళ్యాణం స్వామి వారి ప్రసాదం తలంబ్రాలు అందవేత

**- ఇంద్రపాల్ నగరం సర్పంచ్ గర్దాస్ విక్రమ్**



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 29:** నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్యని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి భద్రాచలం లో శ్రీ సీతారాముల కళ్యాణం లోపాల్గొన్న స్వామి వారి ప్రసాదం తలంబ్రాలు అందజేసిన ఇంద్ర పాలనగరం గ్రామ సర్పంచ్ గర్దాస్ విక్రమ్ మరియు చిన్నపాక శ్రీనివాస్

# అజయ్ మెడికల్ అండ్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ప్రారంభోత్సవం

**- ప్రారంభించిన సర్పంచ్ గర్దాస్ విక్రమ్**



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 29:** గ్రామం ఇంద్రపాలనగరం కొంగరి రాజలింగం ఏర్పాటు చేసిన అజయ్ ఫస్ట్ ఎయిడ్ &మెడికల్ షాప్ ప్రారంభం లో పాల్గొని ప్రారంభం చేసిన సర్పంచ్ గర్దాస్ విక్రమ్ నాణ్యమైన మందులు ఇచ్చి గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి, వార్డ్ మెంబెర్ పుట్టల లక్ష్మమ్మ ముత్యాలు, మందడి విధ్యాసాగర్ రెడ్డి,గర్ధాస్ వినయ్,మంటి లింగస్వామి,మీర్ ఖాజా అలీ, చిన్నపాక శ్రీనివాస్ , రాసవెంకటేష్, సింగణబోయిన సత్యనారాయణ, సింగణబోయిన జంగయ్య , గర్ధాస్ కరుణాకర్, గోల్లేపల్లి యాదయ్య ,మంటి బిక్షపతి, కంబాలపల్లి శ్రీశైలం, బొల్ల నాగరాజు, బోనగిరి మధు, గర్ధాస్ శ్రీకాంత్, గర్ధాస్ మధు, నీరుడు వెంకటేష్, నీరుడు నరేష్, కాటపల్లి నరేష్, కాటపల్లి మహేష్, పగుడాల నరేందర్, కొంగరి నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

